ప్రజాశక్తి
శుక్రవారం 03 మార్చి 2023 5 కర్నూలు





వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

పిడిఎఫ్ అభ్యర్థులకు పెరుగుతున్న మద్దతు

- కాంగ్రెస్, జనసేన మద్దతు ప్రకటన - ప్రచారంలో దూసుకు వెళ్తున్న పిడిఎఫ్ కూటమి అభ్యర్థులు

ప్రజాశక్తి-కర్నూల కలెక్టరేట్

పశ్చిమ రాయలసీమ శాసనమండలి పట్టభద్రులు , ఉపాధ్యాయ స్థానాలకు పిడిఎఫ్ బలపరిచిన అభ్యర్థులు పోతుల నారాజు, కత్తి నరసింహారెడ్డికి అన్ని వర్గాల నుండి మద్దతు లభిస్తుంది. వారికి లభిస్తున్న మద్దతును చూసి అధికార ప్రతిపక్ష పార్టీలకు చెందిన అభ్యర్థులు నివ్వెరపోతున్నారు. పిడిఎఫ్ కూటమి అభ్యర్థులు ప్రచారంలో దూసుకు వెళ్తున్నారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు , ఉపాధ్యాయ శాసనమండలి స్థానాలకు పిడిఎఫ్ అభ్యర్థులుగా పోతుల నాగరాజు, కత్తి నరసింహారెడ్డిలు బరిలో నిలిచారు. యుటిఎఫ్, ఎస్‌టియు, సిఐటియు, ఎఐటియుసి, ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్, డివైఎఫ్ఐ ఎఐవైఎఫ్ , రూటా, బిచె, జెవివి, ఆర్ఇఎఫ్, బిసిటియు, ఎపిఎంఎస్‌టిఎఫ్, ఎంఇడబ్ల్యుఎ సంఘాలతో పాటు బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీ ప్రజా సంఘాలు మద్దతు ప్రకటించాయి. వీటితోపాటు మరికొన్ని ప్రజాసంఘాలు కూడా మద్దతు ప్రకటిస్తున్నాయి. శాసనమండలిలో నిజమైన ప్రతిపక్ష పాత్ర పోషించే పిడిఎఫ్ కూటమి అభ్యర్థులను బలపరుస్తూ కాంగ్రెస్ , జనసేన పార్టీలు కూడా తమ సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. గతంలో మండలికి మేధావులు, విద్యావేత్తలు, సామాజికవేత్తలు వంటి వారిని పంపేవారు. రాజకీయాలకతీతంగా ఈ ఎన్నికలు జరిగేవి. ప్రస్తుతం





జరుగుతున్న ఎన్నికలు పూర్తిగా రాజకీయ రంగుతో ఎన్నికలు కొనసాగులున్నాయి. అధికార ప్రతిపక్ష పార్టీల తరపున బరిలో నిలిచిన అభ్యర్థులు రాజకీయాల్లో ఉన్న వ్యక్తులను బరిలో దింపారు. ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ మాత్రం ఉద్యమ నేపథ్యం కలిగిన అభ్యర్థులను రంగంలోకి దింపింది. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల స్థానానికి పోటీ చేస్తున్న పోతుల నాగరాజుకు మద్దతుగా అనేక ప్రజాసంఘాలు ఇప్పటికే ఇంటింటికి ప్రచారం చేపడుతుండగా ఓటర్ల నుండి అపూర్వ మద్దతు లభిస్తుంది. పిడిఎఫ్ కూటమి ప్రజా సమస్యలను ఎలుగెత్తడంలో శాసనమండలిలో ముందున్న నేపథ్యంలో ఓటర్లు కూడా ఈ కూటమి అభ్యర్థులకు మద్దతు తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో నిలిచిన కత్తి నరసింహారెడ్డికి ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు జూనియర్ కాలేజీ లెక్చరర్లు డిగ్రీ కళాశాల అధ్యాపకులు, పాలిటెక్నిక్ ఇంజనీరింగ్ కళాశాలల, బోధన సిబ్బంది , యూనివర్సిటీ అధ్యాపకులు కూడా ఆయనకు మద్దతు ప్రకటిస్తున్నారు. రోజురోజుకు పిడిఎఫ్ కూటమి అభ్యర్థులకు పెరుగుతున్న ఆదరణ చూసి అధికార ప్రతిపక్ష పార్టీలకు చెందిన అభ్యర్థులు ముక్కున వేలు వేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. పిడిఎఫ్ కూటమి అభ్యర్థులకు ఇదే తరహాలో ఆదరణ పెరిగితే తప్పక విజయ డంకా మోగిస్తారని విద్యావంతుల్లో, మేధావుల్లో...రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

నేటి నుండి పిడిఎఫ్ ఎమ్మెల్సీ నాగరాజు పర్యటన

పశ్చిమ రాయలసీమ పట్టబద్రుల పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు శుక్రవారం నుండి కర్నూలు జిల్లాలో ప్రచారాన్ని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆయన పలు ప్రాంతాల్లో పర్యటించి ఓటర్లను పిడిఎఫ్‌కు మద్దతు పలకాలని అభ్యర్థించనున్నారు. రెండు రోజులపాటు ఆయన కర్నూలు జిల్లాలో తన ప్రచారాన్ని నిర్వహించనున్నారు.

ఐసిడిఎస్ కర్నూలు అర్బన్ ప్రాజెక్టును

పెద్దపాడులో విలీనం చేయొద్దు

- సిఐటియు రాష్ట్ర నాయకురాలు పి.నిర్మల

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలు నగరంలోని సి క్యాంప్ సెంటర్లోలోని ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టు కార్యాలయాన్ని పెద్దపాడు ప్రాజెక్టుకు మార్చవద్దని సిఐటియు రాష్ట్ర నాయకురాలు పి.నిర్మల, జిల్లా నాయకులు ఎం గోపాల్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఐసిడిఎస్ రీజినల్ డైరెక్టర్‌కు సిఐటియు నాయకులు పి నిర్మల, ఎం గోపాల్ , అంగన్వాడీలు ఆర్‌డి కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు నగర ప్రాంతంలోని అంగన్వాడీలకు సి.క్యాంప్ లోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం చాలా అందుబాటులో అందరికీ అనుకూలంగా ఉందని అంగన్వాడీలు తెలిపారు. తమకు యాప్‌లు చెడిపోయినా తిరిగి సరి చేసుకోవడానికి ఈ ప్రాజెక్టులో సౌకర్యం ఉందని తెలిపారు. లీవులు పెట్టాలనుకున్నవారికి రవాణా ఖర్చులు లేకుండా కార్యాలయానికి చేరుకునే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యాలయం పెద్దపాడు ప్రాజెక్టుకు మార్పు చేస్తే అంగన్వాడీలకు విపరీతమైన రవాణాచార్జీలు పెరిగి ఆర్థిక ఇబ్బందులతో పాటు రవాణా ఇబ్బందులు, సమయభావ సమస్యలు ఎదురవుతాయని తెలిపారు. ప్రాజెక్టు మీటింగులకు సెక్టార్ మీటింగ్లకు చాలాకాలంగా టిఎడిఎలు ప్రభుత్వం ఇవ్వకున్నా తమ జీతం నుండే తాము భరిస్తున్నామని తెలిపారు. అతి తక్కువ వేతనాలు ఉన్న తామే భరిస్తూ మీటింగులకు హాజరవుతున్నామని తెలిపారు. పెద్దపాడుకు కార్యాలయం మారిస్తే తమకు రవాణా ఖర్చు విపరీతంగా పెరుగుతుందని తాము భరించే స్థితిలో లేమని పెద్దపాడుకు రవాణా సౌకర్యం కూడా అందుబాటులో లేదని తెలిపారు. రీజనల్ డైరెక్టర్ వినతి పత్రం తీసుకొని అంగన్వాడీల సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి తప్పక పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి నాయకురాలు విజయలక్ష్మి, బాల దర్గమ్మ లు పాల్గొన్నారు.

వైసిపికి అమర్‌నాథరెడ్డి రాజీనామా..?

- ఎమ్మెల్యే తనయుడు రామ్మోహన్ రెడ్డి వేదింపే కారణం?
- వైసిపి నేత అమర్‌నాథ్ రెడ్డి

ప్రజాశక్తి-తుగ్గలి

పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి తనయుడు రామ్మోహన్ రెడ్డి నా తండ్రిని చంపిన శత్రువులతో కుమ్మక్కై నన్ను వేధింపులకు గురి చేస్తున్నాడని దీంతో పార్టీకి రాజీనామా చేస్తున్నానని సింగల్ విండో మాజీ డైరెక్టర్, వైసిపి సీనియర్ నేత కడమకుంట్ల అమర్నాథ్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన గురువారం వీడియోను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా తండ్రి అనిమిరెడ్డిని అతి దారుణంగా అతికిరాతంగా హత్య చేసిన శత్రువులతో చేతులు కలపమని ఎమ్మెల్యే తనయుడు రామ్మోహన్ రెడ్డి నన్ను చిత్రహింసలకు గురి చేస్తున్నాడని ఆందోళన వ్యక్తం చేశారు. చెరుకులపాడు నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు తాను కాంగ్రెస్ నుండి వైసిపిలో చేరానన్నారు. అప్పటినుండి ఇప్పటివరకు పార్టీకి అనుగుణంగా నడుచుకున్నానన్నారు. గ్రామాల అభివద్ధి ద్యేయంగా ఎంచుకొని పనిచేస్తున్నానని శత్రువులతో రాజీ పడకుండా గ్రామాలలో అభివృద్ధి పనులు చేస్తుంటే పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి తనయుడు రామ్మోహన్ రెడ్డి శత్రువులతో చేతులు కలపాలని ఒత్తిడి తెస్తున్నాడని ఆయన తమ ఆవేదనను వెలుబుచ్చారు. ఇప్పటికే పార్టీలో ఉన్న పెద్దలకు కూడా తమ విషయాన్ని తెలియజేశామన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణ ప్రణాళిక చేసుకోవాలి

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో రానున్న వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు ప్రణాళిక చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి సూచించారు. గురువారం సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూఫ్ లెవెల్ , రూఫ్ కాంక్రీట్ దశలో ఉన్న ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా ఇంజనీరింగ్ అసిస్టెంట్లు , హౌసింగ్ సిబ్బంది ద్వారా పూర్తి చేయించాలన్నారు. హౌసింగ్ డే రోజున జిల్లా కలెక్టర్లు పరిశీలించి వాటిని పూర్తి చేసేలా చూడాలన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళను ప్రోత్సహించి వారిని ఇళ్ల నిర్మాణాలకు ముందుకు రావాలన్నారు. రీ సర్వేకు సంబంధించి గ్రౌండ్ ట్రూతింగ్ చేయించి మర్కింగ్స్ , చెక్ పాయింట్స్ వేసుకొని పూర్తి చేయాలని ఆదేశించారు. వ్యవసాయానికి సంబంధించి ఈ-క్రాప్ బుకింగ్ పూర్తి చేయడంతో పాటు రెవెన్యూ వారు సూపర్‌వైజర్ చెక్స్ చేయాలన్నారు. ఒడిఎఫ్, ఒడిఎఫ్ ప్లస్ కు సంబంధించి వివరాలను ఆన్లైన్ నందు అప్లోడ్ చేయాలన్నారు. వేసవి కాలనికి సంబంధించి సమ్మర్ యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కర్నూలు మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్, జిల్లా పరిషత్ సిఇఒ నాసర రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ కోటేశ్వరరావు

పోలింగ్ ప్రక్రియను

సమర్థవంతంగా నిర్వహించాలి

- కలెక్టర్ కోటేశ్వరరావు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

స్థానిక సంస్థల పట్టభద్రుల , ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణలో పిఓలు, ఎపిఓలు పొరపాట్లకు తావివ్వకుండా పోలింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ పి.కోటేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో స్థానిక సంస్థల, పట్టభద్రుల , ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌పై పిఒ,ఎపిఓలకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ .. స్థానిక సంస్థల, పట్టభద్రుల , ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ మార్చి 13న జరగనున్నాయని పోలింగ్ ఉదయం 8 నుండి సాయంత్రం 4 వరకు ఉంటుందని పిఓలు, ఎపిఓలు ఎన్నికల నిర్వహణలో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా పోలింగ్ నిర్వహణ పై అవగాహనను పెంపొందించేందుకు ఈ శిక్షణా నిర్వహిస్తున్నామన్నారు. నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహించేందుకు ఎన్నికల సంఘం ప్రిసైడింగ్ అధికారులకు ఇచ్చిన హ్యాండ్ బుక్ లోని అంశాలను ఒకటికి రెండుసార్లు చదివి బాగా అర్థం చేసుకుని అవగాహన పెంచుకోవాలన్నారు. బ్యాలెట్ పేపర్లు తీసుకునే సమయంలో సంబంధిత పోలింగ్ కేంద్రానికి సంబంధించినవో కాదో ప్రిసైడింగ్ అధికారులు చెక్ చేసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఎంట్రీ , ఎక్సిట్ వేరు వేరుగా లేని సందర్భాల్లో అందుకు సంబంధించిన ఏర్పాట్లు చేసుకోవాలని అదే విధంగా ఒక్కటే బిల్డింగ్‌లో పోలింగ్ కేంద్రాలు రెండు ఉంటే ఓటర్లు కన్ఫ్యూజ్ కాకుండా ఏర్పాట్లు చేయాలని ప్రిసైడింగ్ అధికారులను ఆదేశించారు. పోలింగ్ రోజున ఏర్పాట్లు ఉ.7 గంటలకు పూర్తి చేసి ఉ.8 గంటలకు పోలింగ్ ప్రారంభమయ్యేలా ప్రిసైడింగ్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పోలింగ్ సిబ్బంది చెక్ లిస్టు మేరకు ప్రతి అంశాన్ని పరిశీలించుకోవలసి ఉంటుందన్నారు. ఎన్నికల పోలింగ్ రోజున బ్యాలెట్ బాక్సుల నిర్వహణ, బ్యాలెట్ పేపర్లు, పిఒ డైరీ అలాగే పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను సీల్ వేయుట తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా పిఓ, ఎపిఓలకు జిల్లా కలెక్టర్ అవగాహన కల్పించారు. పోలింగ్ పూర్తి అయిన అనంతరం ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్సులను సీల్ చేసి సంతకాలు తీసుకొని రిసెప్షన్ సెంటర్‌కు బ్యాలెట్ బాక్సలను చేర్చాలని అదే విధంగా పిఒ డైరీ , ఇతర ప్రోఫార్మాలను అందజేయాలన్నారు. ఈ కార్యక్రమాంలో ఎఆర్ఒ, డిఆర్ఒ ఎస్.నాగేశ్వర రావు, జడ్‌పిసిఇఒ నాసర రెడ్డి, కర్నూలు ఆర్‌డిఒ హరి ప్రసాద్, డిపిఒ నాగరాజు నాయుడు, జిల్లా విజిలెన్స్ అధికారి సిద్ధలింగ మూర్తి, డ్వామా ఎపిడి సలీంబాషా, పిఒ,ఎపిఒలు తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్




గ్యాస్ సిలెండర్‌ను పాడెపై పెట్టి వినూత్న ప్రదర్శన చేస్తున్న సిపిఐ నాయకులు

పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలి : సిపిఐ

ప్రజాశక్తి-పత్తికొండ

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని సిపిఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు గురుదాస్ డిమాండ్ చేశారు. గురువారం సిపిఐ ఆధ్వర్యంలో గ్యాస్ ధరలపెంపును నిరసిస్తూ స్థానిక సిపిఐ కార్యాలయం నుండి వినూత్న రీతిలో గ్యాస్ సిలిండర్‌ను పాడే పై పెట్టి పట్టణ పురవీధుల గుండా ఊరేగించి నాలుగు స్తంభాల మండపం దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాన్య ప్రజలపై పెనుబారం పడే విధంగా మోడీ సర్కార్ వంట గ్యాస్ ధరలను అంతకంతకు పెంచుకుంటూ పోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఇప్పటికే నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతుంటే వంట గ్యాస్ సిలిండర్ ధరను రూ.50 పెంచడం దుర్మార్గపు చర్యగా అభివర్ణించారు. పెంచిన గ్యాస్ ధరలను తగ్గించకపోతే సిపిఐ ఆధ్వర్యంలో మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. సిపిఐ పట్టణ కార్యదర్శి ఎన్.రామాంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు సురేంద్ర కుమార్, కారన్న, తిమ్మయ్య, ఎఐటియుసి తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు నెట్టికంటయ్య, రంగన్న, నాయకులు ఎంకె.సుంకన్న, మాదన్న, రామచంద్ర, పెద్ద ముని, ఓబులేసు, శ్రీనివాసులు, పులి, ఉచ్చన్న పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలను డిఎస్‌పి తనిఖీ

ప్రజాశక్తి -సి బెళగల్

మండలంలో ఈ నెల జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా పోలింగ్ కేంద్రాలను డిఎస్‌పి మహేష్ గురువారం తనిఖీ చేశారు. ప్రశాంతంగా సాగుటకు గట్టి చర్యలు చేపట్టాలని కోడుమూరు సిఐ శ్రీధర్, బెళగల్ ఎస్ఐ పీరయ్యను ఆదేశించారు. అలాగే పట్టభద్రులకు ఓటు హక్కును సజావుగా వినియోగించుకోనేలా సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు.

శాసన మండలికి మేధావులను పంపండి



ప్రచారం చేస్తున్న ఐలు, సిఐటియు, నాయకులు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

పశ్చిమ రాయలసీమ పట్టబద్రుల నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న పోతుల నాగరాజుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఐలు, సిఐటియు నాయకులు పట్టబద్రులకు విజ్ఞప్తి చేశారు. కర్నూలు కొత్తపేట ప్రాంతంలో ప్రచారం విస్తృతంగా ప్రచారం చేశారు. టిడిపి వైసిపి పార్టీల నుంచి నిలబడిన అభ్యర్థులు పట్టభద్రులకు డబ్బులు ఆశ చూపి ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని అటువంటి వారికి ఓటు వేయకుండా పోతుల నాగరాజును గెలిపించాలని కోరారు. ఇప్పటివరకు పిడిఎఫ్ తరపున గెలిచిన ఎమ్మెల్సీలు ప్రజా సమస్యలను తీసుకుని పనిచేసిన సందర్భాలు ప్రజలకు తెలుసునని, కనుక పిడిఎఫ్ అభ్యర్థి అయినా పోతుల నాగరాజుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిఐటియు నగర ఉపాధ్యక్షులు ఎం. రాజశేఖర్, ఐలు నగర ఉపాధ్యక్షులు లక్ష్మన్న , నగర సహాయ కార్యదర్శి వి.రవికుమార్, ఆవాజ్ నగర నాయకులు చోటు బై, అనిఫ్, పాల్గొన్నారు.

పోతుల నాగరాజును గెలిపించాలి

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ పోతుల నాగరాజు విజయాన్ని కాంక్షిస్తూ 23వ వార్డులోని శ్రీరామ నగర్ లో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి. జయరాజు , సిఐటియు కర్నూలునగర అధ్యక్షులు ఆర్.నరసింహులు గ్రాడ్యుయేట్ ఓటర్స్ ను కలిసిపోతుల నాగరాజు కు మొదట ప్రాధాన్యత ఓటును వేయాలని కోరారు. ఓటర్స్ నుంచి విశేష



వెల్దుర్తిలోప్రచారం నిర్వహిస్తున్న నగేష్, తదితరులు



పిడిఎఫ్ తరుపున ప్రచారం చేస్తున్న జయరాజు, నరసింహులు

స్పందన లభించింది. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రాజు మాట్లాడుతూ నిరుద్యోగ, ఉద్యోగ, పెన్షనర్ల, సమస్యలపై నిరంతరం పోరాడే పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజుకు మొదటి ప్రాధాన్యత ఓటును వేయాలని తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చూపినటువంటి దారిలో నడిచే పోతుల నాగరాజును గెలిస్తే ఆ గెలుపు ప్రజలందరి గెలుపుగా ఉంటుందని అన్నారు.

ఉద్యమ నేపథ్యం కలిగిన అభ్యర్థులకు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేయండి

వెల్దుర్తి : వెల్దుర్తి మండల కేంద్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు బ్యాంకులలో గ్రాడ్యుయేట్స్ డాక్టర్ పోతుల నాగరాజుకు, టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరుతూ సిఐటియు మండల అధ్యక్షులు రాజు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్, ఎఐఎస్ఎఫ్ నాయకులు కృష్ణ ప్రచారం నిర్వహించారు.

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులకు రజకవృత్తిదారుల సంఘం మద్దతు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : ప్రజా ఉద్యమ నాయకులు పోరాటాలు చేయకలిగిన పిడిఎఫ్ అభ్యర్థి పోతుల నాగరాజు, టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డికి మా సంపూర్ణ మద్దతు ఉంటుందని ఎపి రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి.గురు శేఖర్ అన్నారు. గురువారం ఎపి రజక వృత్తిదారుల సంఘం నగర కమిటీ సమావేశం కర్నూలు కెకె భవన్‌లో ఓల్డు సిటీ కార్యదర్శి సిహెచ్. శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. సి. గురుశేఖర్, న్యూ సిటీ కార్యదర్శి శేషాద్రి ఎమ్మెల్సీ అభ్యర్థుల గోడ పత్రికను విడుదల చేశారు. వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజా ఉద్యమాల్లో పాల్గొంటూ రాష్ట్ర వ్యాప్తంగా చేతివృత్తిదారుల సమస్యల పైన ప్రస్తుత పిడిఎఫ్ ఎమ్మెల్సీలు రజక వృత్తిదారుల సమస్యలను శాసనమండలిలో మన గళాన్ని వినిపిస్తున్న పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ఉన్నారన్నారు. రాబోయే కాలంలో రజక వృత్తిదారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు , మన సమస్యలను పరిష్కరించేందుకు పిడిఎఫ్ ఎమ్మెల్సీలు కృషి చేస్తారని అన్నారు. ఈ సమావేశంలో కర్నూల్ ఓల్డ్ సిటీ అధ్యక్షురాలు జయమ్మ, జిల్లా కమిటీ సభ్యులు రవిశంకర్, ముజఫర్ నగర్ రమణ, నగర కమిటీ సభ్యులు మద్దిలేటి, కర్రేన్న, కాంతారావు, శ్రీనివాసులు, పక్కీరప్ప, ఓల్డ్ సిటీ నాయకులు ఈశ్వరమ్మ, పకిరమ్మ, చిన్న నరసమ్మ, కిషోర్, కురుమూర్తి, చందు పాల్గొన్నారు.



పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఎపి రజక వృత్తిదారుల సంఘం నాయకులు

బాలోత్సవంలో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ :



ఎ.ి (బ వ రి 27,28 తేదీలలో మాం టేస్సోరి ఇండస్ హైస్కూల్ కర్నూలులో నిర్వహించిన కర్నూలు బాలోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రతిభ కనబర్చిన లిటిల్ హార్ట్స్ హైస్కూల్ విష్ణుటౌన్ షిప్ సంతోష నగర్ విద్యార్థులను గురువారం అభినందించారు. వ్యాసరచన పోటీలో తృతీయ బహుమతి ఎస్. భుశ్రతరుణం., జానపద గీతాలపానకు ద్వితీయ బహుమతి సాయిమేఘన, తేజశ్రీ, రేవతి, అశ్రఫన్, మమత, విష్ణుప్రియ, సాధించారు. జానపద నృత్యానికి తృతీయ బహుమతి. రాంచరణ్, అభి, భరత్, హనీఫ్, చరణ్, విష్ణు..బహుమతులు సాధించిన విధ్యార్థులను పాఠశాల అధ్యాపకులు ,యజమాన్యం అభినందించాడు.

నగరపాలక సంస్థలో నరకం

వేదిస్తున్న తాగునీరు, బాత్రూముల సమస్య

కర్నూలు కార్పొరేషన్ : నగరపాలక సంస్థ కార్యాలపరిధిలోని సిబ్బందికి తాగునీరు బాత్రూములు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇబ్బందులకు కారణమే మని డిప్యూటీ కమిషనర్‌ను అడగగా కొత్త బిల్డింగ్ కడుతున్న తరుణంలో బాత్రూంలు పడగొట్టామని , పైప్ లైన్ కట్ అయినందున సమస్య ఉత్పన్నమైందన్నారు. ప్రత్యానమాయంగా ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలిపారు. మహిళల కోసం ప్రత్యేకంగా బాత్రూంలను మరమతులు చేయించి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లుచేస్తున్నట్లు చెప్పారు. అవసరమైతే మొబైల్ టాయిలెట్లను కూడా ఏర్పాటు చేస్తామన్నారు.



ప్రతిభ చాటిన విద్యార్థులతో పిబివి.సుబయ్య , ఉపాధ్యాయులు

బాలోత్సవంలో రవీంద్ర విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ : రవీంద్ర ఇంగ్లీషు మీడియం స్కూలు, మాధవ నగర్ , రవీంద్ర టాలెంట్ స్కూల్, రెవెన్యూకాలనీ విద్యార్థులు "బాలోత్సవ్" పోటీలలో పాల్గొని వేర్వేరు అంశాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. కరస్పాండెంట్ పిబివి.సుబ్బయ్య అధ్వర్యంలో అభి నందన సభలో పతకాలు సాధించిన విధ్యార్థులను అభి నందించారు. తమ విద్యార్థులు విద్యయందేకాక, ఇతర పోటీలలో అత్యుత్సా హంతో పాల్గొని చక్కని ప్రతిభ చూపిస్తున్నారని ప్రశంసించారు. వైస్ ప్రిన్సిపల్ శారద, సుబద్ర, కో-ఆర్డినేటర్ అక్తర్ బేగం, అడ్మిన్ బాలు హాజరయ్యారు.

ఇబ్బందుల్లేకుండా చూడాలి

- ఆర్‌డిఒ మోహన్‌దాస్ - పోలింగ్ కేంద్రంలో తనిఖీలు

ప్రజాశక్తి - హాలహర్వి

ఓటు వేసేందుకు వచ్చిన వారికి ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూసుకోవాలని పత్తికొండ ఆర్‌డిఒ మోహన్ దాస్ సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో గురువారం హాలహర్విలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రంలో అవసరమైన సౌకర్యాల ఏర్పాటుపై తహశీల్దార్ మల్లికార్జునకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తాగునీరు, విద్యుత్ సరఫరా తదితర విషయాల్లో జాగ్రత్త వహించాలని సూచించారు. అనంతరం మండలంలోని తహశీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. సిఐ ఈశ్వరయ్య, ఎస్ఐ విజయ్ కుమార్ పాల్గొన్నారు. **చిప్పగిరి** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను తహశీల్దార్ లక్ష్మీనారాయణ, ఆలూరు సిఐ ఈశ్వరయ్య పరిశీలించారు. చిప్పగిరిలో రెండు పోలింగ్ కేంద్రాలకు గాను 497 మంది పట్టభద్రుల ఓటర్లకు 9వ తరగతి 'బి' రూమ్, 13 మంది ఉపాధ్యాయులకు 9వ తరగతి 'ఎ' రూమ్ ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులను కల్పిస్తున్నామని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు రఘునాథ్, సీనియర్ అసిస్టెంట్ మధు స్వామి, ఎఎస్ఐ నజీర్ అహ్మద్ పాల్గొన్నారు. **మంత్రాలయం** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనాలను సిఐ శ్రీనివాసులు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ... ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.



కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఆర్‌డిఒ మోహన్ దాస్

ప్రతాప్ స్వామి అభివృద్ధి చెందాలి

- పట్టణ ప్రముఖులు

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని పట్టణంలోని ప్రముఖ వ్యాపారవేత్త, కాంట్రాక్టర్ ఎగ్గట్టి ప్రతాప్ స్వామి వ్యాపార రంగంలో, పారిశ్రామిక రంగంలో అభివృద్ధి సాధించాలని, మరింత మందికి ఉపాధి కల్పించాలని ఆదోని ప్రముఖులు ఆకాంక్షించారు. గురువారం ఆలూరు రోడ్డులో నూతన శ్రీసుగురేశ్వర ప్రెసింగ్ మిల్ పూజా కార్యక్రమం చేపట్టారు. ఎమ్మెల్యే వై.సాయి ప్రసాద్ రెడ్డి, టిడిపి మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె కృష్ణమ్మ, ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ మధిర భాస్కర్ రెడ్డి, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు, ఎల్ఎల్‌సి మాజీ ఛైర్మన్ బసాపురం రామస్వామి, వడ్డేమాన్ గోపాల్, ఆదోని ప్రముఖ వ్యాపారవేత్త సౌదీ రావూఫ్, టిడిపి సీనియర్ నాయకులు సోముశేఖర్ రెడ్డి, మల్లికార్జున, రామచంద్ర, ఎమ్‌డి.హుస్సేన్, సాధిక్ వలీ, మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ సుధాకర్ హాజరయ్యారు. అలాగే మార్కెట్ యార్డు ఛైర్మన్ మహబూబ్ బాషా, వ్యాపారవేత్త శ్రీకాంత్ రెడ్డి, విట్టా రమేష్, టిడిపి నాయకులకు పారిశ్రామికవేత్త ఎగ్గటి ప్రతాప్ స్వామి ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలియజేశారు.



హాజరయిన పట్టణ ప్రముఖులు

విజేతలకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి - నందవరం

ఎద్దుల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. టి.సోమలగూడూరు గ్రామంలో శ్రీపెద్దమ్మ, మారెమ్మ దేవర సందర్భంగా వైసిపి సీనియర్ నాయకులు వెంకటేశ్వర రెడ్డి, గ్రామ పెద్దల సమక్షంలో ఎద్దుల బండలాగుడు పోటీలను నిర్వహించారు. మొదటి బహుమతి గొర్రెల మహేష్ రూ.20,016, రెండో బహుమతి గోరంట్ల రూ.15,016, మూడో బహుమతి సోమన్న రూ.10 వేలు, నాలుగో బహుమతి నాగరాజు రూ.5,016లను గెలుపొందిన వృషభాల యజమానులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతు పక్షపాతి, ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి, వైసిపి సీనియర్ సీనియర్ నాయకులు జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో దేవర సందర్భంగా గ్రామంలో ఎద్దుల బండలాగుడు పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. పోటీల్లో వివిధ ప్రాంతాల నుంచి 15 జతల ఎద్దులు పాల్గొన్నట్లు చెప్పారు. గెలుపొందిన ఎద్దుల యజమానులకు నగదును అందించినట్లు తెలిపారు. బాలముని, మోహన్ రెడ్డి, సోమన్న పాల్గొన్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న వైసిపి సీనియర్ నాయకులు వెంకటేశ్వర రెడ్డి

అరగంట ఆలస్యమైందని...

- 120 మంది కూలీలు వెనక్కి - ఉపాధి పనుల్లో ఈరోజు మీకు చోటు లేదు
- హాజరు పట్టిక పంపించేశానన్న ఫీల్డ్ అసిస్టెంట్ - ఆందోళన చెందుతున్న ఉపాధి కూలీలు

ప్రజాశక్తి - హోళగుంద

అరగంట ఆలస్యమైందని ఉపాధి కూలీలను వెనక్కి పంపించారు. ఈ సంఘటన మండలంలోని గజ్జల్లి గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. దాదాపు 120 మంది కూలీలు అరగంట ఆలస్యంగా పని ప్రదేశానికి చేరుకున్నారు. 'నేను మీరు రాకముందే హాజరు పట్టికను పైకి పంపించాను. ఈరోజు మీకు పని కల్పించడం కుదరద'ని ఫీల్డ్ అసిస్టెంట్ తెగేసి చెప్పారు. చేసేదేమీ లేక కూలీలు ఇంటి బాట పట్టారు. వలసలు వెళ్లకండని, పనులు కల్పిస్తామని ప్రగల్భాలు పలుకుతున్న జిల్లా, మండల స్థాయి అధికారులు కింది స్థాయి సిబ్బందిని గాడిలో పెట్టడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఉపాధి కూలీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కూలిపోతే కుండ కాలి అన్నట్లుగా తమ బతుకులు ఉన్నాయని, ఈ ఏడాది అధిక వర్షాల వల్ల చేతికి వచ్చిన పంటలన్నీ నోటి దాకా రాకుండా పోయాయని కూలీలు వాపోతున్నారు. ప్రస్తుతం గ్రామాల్లో తమకు ఏ పని దొరకడం లేదని, తమను వెనక్కి పంపడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు.



పనులు కల్పించకపోవడంతో గ్రామానికి తిరిగి వచ్చిన ఉపాధి కూలీలు

మండల మీట్‌లో అధికారులను నిలదీసిన మాజీ ఎంపిటిసి కంచప్ప

గురువారం జరిగిన మండల మీట్‌లో మాజీ ఎంపిటిసి, వైస్ ఎంపిపి తనయుడు కించప్ప అధికారులను నిలదీశారు. తమ గ్రామం గజ్జల్లిలో 120 మంది కూలీలను ఫీల్డ్ అసిస్టెంట్ రంజాన్ అరగంట ఆలస్యమైందని వెనక్కి పంపడం ఎంతవరకు సమంజసమని ఈఓ సూర్యప్రకాష్‌ను నిలదీశారు. భవిష్యత్తులో ఇలా జరిగితే సహించేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో గ్రామస్తులకు ఉపాధి పనులు చాలా అవసరమని, తమ గ్రామం నుంచి అధిక సంఖ్యలో బెంగళూరు, గుంటూరు వంటి ప్రాంతాలకు వలస వెళ్లారని గుర్తు చేశారు.

పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలి : సిపిఎం

ప్రజాశక్తి - పెద్దకడబూరు

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వంట గ్యాస్ ధరలను విపరీతంగా పెంచుతూ సామాన్యులపై భారాలు మోపుతోందని, తక్షణమే ఆ భారాలను ఉపసంహరించుకోవాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం పెద్దకడబూరు తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. సిపిఎం సీనియర్ నాయకులు కె.పరమేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రామన్న, సిపిఎం మండల కార్యదర్శి ఈ.తిక్కన్న, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు బి.దాసు, సిఐటియు నాయకులు చిరంజీవి, ఐద్వా నాయకులు రాధమ్మ మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గ్యాస్ ధరలను పెంచుతూ పోతోందని విమర్శించారు. 2014 మార్చిలో రూ.410 ఉన్న సిలిండర్ ధర ప్రస్తుతం రూ.1,155లకు చేరిందని తెలిపారు. గృహ వినియోగానికి వాడే వంటగ్యాస్‌పై రూ.50, వాణిజ్య అవసరాలకు వినియోగించే సిలిండర్‌పై రూ.350 భారం మోపిందని చెప్పారు. సామాన్య, మధ్య తరగతి ప్రజలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు. గ్యాస్ ధరల పెంపును తక్షణమే రద్దు చేయాలని, లేకపోతే ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటాలను కొనసాగిస్తామని హెచ్చరించారు. వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. **కౌతాళం** లోని వాల్మీకి మహర్షి సర్కిల్‌లో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. సిపిఎం సీనియర్ నాయకులు మల్లయ్య, సిపిఎం మండల కన్వీనర్ ఈరన్న, కెవిపిఎస్ అధ్యక్ష, కార్యదర్శులు మారయ్య, వీరేష్, తాయప్ప, జగదీష్ పాల్గొన్నారు.



పెద్దకడబూరులో వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు



కౌతాళంలో నిరసన చేపడుతున్న సిపిఎం నాయకులు

కుప్పగల్ స్టేషన్‌లో రైళ్లను ఆపండి

- ఎమ్మెల్యేకు సయ్యద్ మున్నా పాషా వినతి

ప్రజాశక్తి - ఆదోని

ఉరుకుంద ఈరన్న స్వామి దేవస్థానానికి, కౌతాళం ఖాదర్ లింగ స్వామి దర్గాకు వచ్చే భక్తుల సౌకర్యార్థం కుప్పగల్లు రైల్వే స్టేషన్‌లో రైళ్లను ఆపాలని కౌతాళం శ్రీజగద్గురు ఖాదర్ లింగ స్వామి దర్గా పీఠాధిపతి సయ్యద్ మున్నా పాషా సాహెబ్ కోరారు. గురువారం దర్గా పిఆర్ఓ రఫిక్ ద్వారా ఆదోని ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కరోనా కంటే ముందు కుప్పగల్లు రైల్వే స్టేషన్‌లో కెఎస్ఆర్ బెంగళూరు నుంచి నాందేడ్‌కు వెళ్లే, చెన్నై నుంచి ముంబయికి వెళ్లే మెయిల్ ఎక్స్‌ప్రెస్ రైలు ఆగేవని తెలిపారు. కరోనా తర్వాత ఆ రైళ్లు ఆగడం లేదని, ఇప్పటికైనా ఆ రైళు ఆగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయాన్ని సికింద్రాబాద్ జోనల్ స్థాయి సమావేశంలో సికింద్రాబాద్ రైల్వే జోన్ సభ్యులుగా తాను అధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఆస్పత్రి సలహా సంఘం సభ్యులు నసరుద్దీన్ పటేల్ పాల్గొన్నారు.

సమస్యలపై గళమెత్తే వారిని ఎన్నుకోవాలి

- సిఐటియు జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ

ప్రజాశక్తి - ఆదోని

ప్రజా సమస్యలపై గళమెత్తే వారిని ఎన్నుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ కోరారు. గురువారం పట్టణంలోని హనుమాన్ నగర్‌లో పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజును గెలిపించాలని సిఐటియు నాయకులు ప్రచారం చేశారు. ఓటర్లను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, నిరుద్యోగుల సమస్యలపై చట్టసభల్లో గళమెత్తే వారిని ఎన్నుకోవాలని కోరారు. నాయకులు లక్ష్మన్న, తిప్పన్న ఉన్నారు. **కోసిగి (రూరల్)** మండలంలోని సాతనూరు గ్రామంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. సిఐటియు మండల కార్యదర్శి కె.రాముడు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. **దేవనకొండ**, కోటకొండ, కరివేముల, కుంకనూరు గ్రామాల్లో పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థుల తరపున ప్రజా సంఘాల నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యకాస జిల్లా అధ్యక్షులు బి.వీరశేఖర్, మండల గౌరవాధ్యక్షులు నరసారావు మాట్లాడారు. పిడిఎఫ్ తరపున పోటీ చేస్తున్న పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజుకు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. విలువలతో కూడిన రాజకీయాలు కేవలం ప్రజాసంఘాల నాయకులు మాత్రమే చేయగలరని పేర్కొన్నారు. తమ జీతభత్యాలను ప్రజా ఉద్యమ అవసరాల కోసం వెచ్చిస్తున్న పిడిఎఫ్ అభ్యర్థులకు ఓటు వేయాలని కోరారు. రాష్ట్రంలో అరాచక పాలనకు వ్యతిరేకంగా, నిరుద్యోగ సమస్యపై, ఉద్యోగ, కార్మిక, యువజన, విద్యార్థి, మహిళా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. ప్రజా సంఘాల నాయకులు యూసుఫ్ బాష, అశోక్, నెట్టేకల్, సూరి సంజన, భాస్కర్, రామాంజి, మధు, శ్రీనివాసులు, ఓంకార్, వీరన్న, శ్రీనివాసులు పాల్గొన్నారు. **ఎమ్మిగనూరులో** సిఐటియు, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందామని సిఐటియు నాయకులు అంబేద్కర్, ఎస్ఎఫ్ఐ నాయకులు అజిత్ కోరారు. ఎస్ఎఫ్ఐ నాయకులు సైపుల్లా పాల్గొన్నారు.



ఆదోనిలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



కోసిగిలో



దేవనకొండలో

కబడ్డీ విజేతలకు అభినందనలు

ప్రజాశక్తి - ఆదోని

చిత్తూరు జిల్లా నగరిలో జరిగిన రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ అండర్-14 బాలబాలికల కబడ్డీ విజేతలను ఆర్ట్స్ కళాశాల కరస్పాండెంట్ దైవాధీనం రెడ్డి అభినందించారు. గురువారం ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్రస్థాయిలో రాణించి జిల్లాకు పేరు, ప్రఖ్యాతలు తీసుకురావడం ప్రశంసనీయమన్నారు. ఆదోనిలో నిర్వహించిన శిక్షణలో తర్ఫీదు ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులకు దుస్తులు, భోజన సదుపాయం కల్పించిన ఫిజికల్ డైరెక్టర్ కంబిరెడ్డి, కడ్డీస్ పాఠశాల, నేషనల్ స్కూల్ కరస్పాండెంట్ గోపాల్ రెడ్డికి సంఘం నాయకులు ధన్యవాదాలు తెలిపారు. వ్యాయామ సంఘం అధ్యక్షులు నరసింహులు, ప్రధాన కార్యదర్శి నరసింహ రాజు, కోశాధికారి ఆనంద్, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు నరసయ్య, ఈరన్న, రామన్న, హరిత, గంగాధర్, సత్యనారాయణ, పెద్దా నారాయణ, హరిబాబు పాల్గొన్నారు.

వడ్డీలను సకాలంలో చెల్లించాలి

- సొసైటీ ఛైర్మన్ కట్టెల గోవర్ధన్

ప్రజాశక్తి - ఆస్పరి

ఆస్పరి ప్రాథమిక సహకార సంఘంలో తీసుకున్న అన్ని రకాల రుణాలకు సంబంధించి వడ్డీలను సకాలంలో చెల్లించాలని సొసైటీ ఛైర్మన్ కట్టెల గోవర్ధన్ కోరారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతు నేస్తం, రాజన్న చేయూత, క్రాప్ లోన్స్, ఎల్‌టి లోన్స్‌కు సంబంధించి వడ్డీలను ఈఏడాది మార్చిలోపు చెల్లించి రెన్యువల్ చేసుకోవాలని కోరారు. ప్రతి రైతు కూడా తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లిస్తే ప్రభుత్వం నుంచి లబ్ధి చేకూరుతుందన్నారు. డైరెక్టర్ కురువ రంగన్న, సొసైటీ సిఇఒ అశోక్ పాల్గొన్నారు.

ఆలిండియా పోటీలకు ఎంపికపై హర్షం

ప్రజాశక్తి - ఆదోని

ఆలిండియా సెపక్ తక్రా పోటీలకు పట్టణంలోని అరుణ్‌జ్యోతి నగర్‌కు చెందిన కెఎస్.సురేంద్ర ఎంపిక కావడంపై ఆదోని ఫిలిప్స్ కబడ్డీ అసోసియేషన్ సభ్యులు ఎస్.అమర్ ప్రకాష్, నాగరాజు, రవి హర్షం వ్యక్తం చేశారు. గురువారం పట్టణంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో వారు సురేంద్రను అభినందించారు. ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న సురేంద్ర మార్చి 1 నుంచి 3 వరకు మణిపూర్‌లో జరిగే ఆలిండియా పోటీల్లో ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. అక్కడ కూడా ప్రతిభ చాటి అంతర్జాతీయ స్థాయిలో పేరు, ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

పూలచింత మఠం పీఠాధిపతికి నాణేలతో తులాభారం

ప్రజాశక్తి - నందవరం

పూలచింత శ్రీవర బండే గురు మఠం పీఠాధిపతి శ్రీశంకరయ్య తాతకు నాణేలతో తులాభారం నిర్వహించారు. గురువారం పూలచింత మఠంలో గ్రామస్తులతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన భక్తుల సమక్షంలో తులాభారం నిర్వహించారు. ఈ తులాభారానికి వచ్చిన మొత్తాన్ని మఠం అభివృద్ధికి ఖర్చు చేయనున్నట్లు ఉప పీఠాధిపతి వర బండే గురుస్వామి తెలిపారు.

4, 5న అంతర్ రాష్ట్ర వాలీబాల్ టోర్నమెంట్

ప్రజాశక్తి - దేవనకొండ

దేవనకొండలో మూగితాత ఉరుసు ఉత్సవాల సందర్భంగా ఈనెల 4, 5న అంతర్ రాష్ట్ర వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు, వాలీబాల్ అసోసియేషన్ సభ్యులు గురువారం తెలిపారు. పోటీల్లో గెలుపొందిన జట్లకు మొదటి బహుమతి జడ్‌పిటిసి రూ.40,016, ద్వితీయ బహుమతి దేవనకొండ సోల్జర్స్ రూ.30,016, మూడో బహుమతి నీలి ధ్రువ తేజ రూ.20,016, నాలుగో బహుమతి వెంకట రెడ్డి రూ.10,016, ఐదో బహుమతి నయారా పెట్రోల్ బంక్ రూ.8,016 అందజేయనున్నట్లు తెలిపారు.

బీమా తక్షణ సాయం అందజేత

ప్రజాశక్తి - హోళగుంద

ఎల్లార్తి గ్రామంలో అనారోగ్యం మృతి చెందిన కురువ మల్లికార్జున భార్య కురువ లక్ష్మికి వైఎస్ఆర్ బీమా కింద గురువారం మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10 వేలు అందజేశారు. యువ నేత ఎస్‌కె.గిరి మాట్లాడుతూ... కుటుంబ పెద్ద చనిపోతే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పేదల కోసం వైఎస్ఆర్ బీమా కింద రూ.7 లక్షలకు పెంచారని తెలిపారు. సచివాలయం వెల్ఫేర్ కుషా నాయక్, వెంకటేష్, శేఖర్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో హత్తి బెళగల్ సత్తా

ఆలూరు : రాష్ట్రస్థాయి అండర్-14 సెపక్‌తక్రా బాలుర విభాగంలో ఆలూరు మండలం హత్తి బెళగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. అలాగే అండర్-14 బాలికల విభాగంలో మూడో స్థానంలో నిలిచారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు రియాజ్, వరుణ్ కుమార్, రోషన్ బీ, మానస, చాందినిని గురువారం అభినందించారు. రియాజ్ రాష్ట్రస్థాయిలో సత్తా చాటి జాతీయస్థాయి స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్, వ్యాయామ ఉపాధ్యాయులు చిన్న బాబు తెలిపారు.

బదినేహాల్‌లో చోరీ

కౌతాళం : కౌతాళం పోలీసు స్టేషన్ పరిధిలోని బదినేహాల్ గ్రామంలో గురువారం చోరీ జరిగింది. రెండు తులాల బంగారం, 45 తులాల వెండి, రూ.10 వేల నగదు చోరీకి గురైనట్లు బాధితులు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. గ్రామానికి చెందిన షేకమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి తెలిపారు.

ఇంటి దగ్గర నుంచే నీరు...

- వేసవి ప్రారంభంలోనే తాగునీటికి ఇబ్బంది పడుతున్న విద్యార్థులు
- ఫిల్టర్ వాటర్ మిషన్ చెడిపోయిందన్న పాఠశాల సిబ్బంది

ప్రజాశక్తి - చిప్పగిరి

వేసవి ప్రారంభంలోనే తాగునీటి కోసం విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. మధ్యాహ్న భోజనం చేసేందుకు ఇంటి దగ్గర నుంచే బాటిళ్లలో నీటిని తెచ్చుకుంటున్నారు. ఫిల్టర్ వాటర్ మిషన్ చెడిపోవడంతోనే ఇబ్బందులు తప్పడం లేదని పాఠశాల సిబ్బంది పేర్కొంటున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతుల కల్పనకు రూ.కోట్లు ఖర్చు పెడుతోంది. వాస్తవంలో అవి అమలు కావడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు తెలుపుతున్నారు. చిప్పగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరూ మధ్యాహ్న భోజన సమయంలో తాగునీటి కోసం అల్లాడుతున్నారు. వేసవి ప్రారంభం కావడం వల్ల వెంట తెచ్చుకున్న ఒక్క బాటిల్ నీటిని భోజనం చేసే లోపలే తాగేస్తున్నామని విద్యార్థులు వాపోతున్నారు. పాఠశాలకు సుదూర గ్రామాల నుంచి చాలామంది విద్యార్థులు వస్తున్నారు. పాఠశాలలో తాగునీరు లేక ఉప్పు నీరే తాగుతున్నామని విద్యార్థులు వాపోతున్నారు. పాఠశాలలో ఉన్న ఫిల్టర్ వాటర్ మిషన్ ఎప్పుడు చెడిపోయిందో తెలియని పరిస్థితి. ఫిల్టర్ వాటర్‌పై పాఠశాల సిబ్బందిని అడగగా... ఏజెన్సీ వారికి సమాచారం ఇచ్చామని, ఇంతవరకు వారు రాలేదని, వారు ఎప్పుడు చేస్తారో కూడా తెలియదని వారు సమాధానం చెప్పారు. పాఠశాలల రూపరేఖలు మార్చామని రాష్ట్ర ప్రభుత్వం పదేపదే చెబుతోంది. వాస్తవానికి చాలా లోటుపాట్లు కనిపిస్తున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. పాఠశాల సిబ్బంది చిన్న సమస్య వచ్చిన వెంటనే పరిష్కరించేలా లేదా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరుతున్నారు.



ఒకే బాటిల్ నీటిని పంచుకుంటున్న విద్యార్థులు

ఉప్పు నీరు తాగాల్సి వస్తోంది

- తేజ, 7వ తరగతి విద్యార్థి, గుమ్మనూరు గ్రామం



పాఠశాలలో తాగు నీరు లేకపోవడం వల్ల మా గ్రామం నుంచే తెచ్చుకుంటున్నాం. కొన్ని సందర్భాల్లో ఉప్పు నీరు తాగాల్సి వస్తోంది. పాఠశాలలో ఉన్న ఫిల్టర్ మిషన్ చెడిపోయిందని అంటున్నారు. దానికి ఎప్పుడు మరమ్మతులు చేపడతారో అర్థం కావడం లేదు.

ఏజెన్సీ వారికి సమాచారం ఇచ్చాం

- ప్రధానోపాధ్యాయులు రఘునాథ్

ఫిల్టర్ మిషన్ చెడిపోయింది వాస్తవమే. ఏజెన్సీ వారికి సమాచారం ఇచ్చిన స్పందన లేదు. వేసవి ప్రారంభం కావడంతో విద్యార్థుల ఇబ్బందులు గమనించి ప్రజాప్రతినిధులు అయిన స్పందించి ఫిల్టర్ మిషన్ సమస్యను పరిష్కరించాలి.

భూమిరెడ్డి గెలుపుతో వైసిపి పతనం మొదలు

- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ

ప్రజాశక్తి - నందవరం

టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుతో వైసిపి పతనం మొదలవుతుందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయ నాగేశ్వర రెడ్డి తెలిపారు. గురువారం పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని గురజాల, నాగలదిన్నె గ్రామాల్లో పర్యటించారు. ఆయా గ్రామాల్లో పట్టభద్రులను కలిసి టిడిపి తరపున పోటీ చేస్తున్న భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. టిడిపి నాయకులు ఖాసీం వలీ, చిన్న రాముడు, ధర్మపురం గోపాల్, గజేంద్ర రెడ్డి, జబ్బార్, ఐ టిడిపి నాయకులు వీరేష్ పాల్గొన్నారు. **ఆదోని** నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాంత్రికి, కొత్తూరు, దొడ్డనగేరి గ్రామంలో జరిగిన ప్రచారంలో ఆదోని ఎమ్మెల్సీ ఎన్నికల అబ్జర్వర్ నల్లగట్ల స్వామి దాసు, టిడిపి కర్నూలు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి భూపాల్ చౌదరి పాల్గొన్నారు. మారుతీ నాయుడు, బుద్ధా రెడ్డి, తిమ్మప్ప, లక్ష్మీనారాయణ, వెంకటేష్, సుబ్బు, జయరామ్, అంజి, ఐసి.రామకృష్ణ, ఇవి.రాముడు, గిడ్డయ్య, చాకలి గిడ్డయ్య, డీలర్ రామాంజనేయులు, కొత్తూరు రాజు, వీరేంద్ర, అన్వేష్, షేకన్న పాల్గొన్నారు. **కౌతాళం** మండలంలోని మేళిగనూరు, నదిచాగి, కుంబాలనూర్ గ్రామాల్లో రాంగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల టిడిపి అభ్యర్థి భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డికి ఓటు వేసి జగన్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని తెలుగు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి అడివప్ప గౌడ్ కోరారు. మాజీ సర్పంచి దేవరాజు గౌడ్, చంద్రప్ప, బసన్న గౌడ్, జమ్మన్న గౌడ్, ఫక్కీరయ్య, పెద్దన్న, చిన్న పాల్గొన్నారు.



నందవరం : ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ



ఆదోనిలో ప్రచారం నిర్వహిస్తున్న



కౌతాళంలో మాట్లాడుతున్న అడివప్ప గౌడ్

తాగునీటి సమస్య లేకుండా చర్యలు

- ఎంపిపి లక్ష్మీదేవి, సర్పంచి రంగస్వామి

ప్రజాశక్తి - దేవనకొండ

మండలంలోని గద్దెరాళ్ల గ్రామంలో జరిగే మారెమ్మ దేవర ఉత్సవాల నేపథ్యంలో భక్తులకు తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపిపి లక్ష్మీదేవి, సర్పంచి రంగస్వామి, వైసిపి నాయకులు చంద్రన్న తెలిపారు. గురువారం వారు మాట్లాడారు. ఈనెల 13, 14, 15న మారెమ్మ దేవర ఉత్సవాలు జరుగుతున్నాయని, ఈ ఉత్సవాలను తిలకించడానికి వేలాది మంది భక్తులు హాజరవుతారని తెలిపారు. తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ మేరకు నూతన చేతి పంపు బోరు వేయించినట్లు తెలిపారు.



ఎమ్మెల్సీ బిటిని కలిసిన నాయకులు

ప్రజాశక్తి - ఆదోని

టిడిపి సీనియర్ నాయకులు, ఎమ్మెల్సీ బిటి.నాయుడును కలిసి రాజకీయ పరిస్థితులు చర్చించామని ఆదోని టిడిపి నాయకులు తెలిపారు. గురువారం జుమ్మాలదిన్నెలో జరిగిన దేవర ఉత్సవానికి హాజరైన బిటి.నాయుడుకు పూలమాల వేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా బిటి.నాయుడు మాట్లాడారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి వచ్చే ఎన్నికల్లో టిడిపి గెలిచేలా కృషి చేయాలని తెలిపారు. కష్టపడే వారికి టిడిపిలో తప్పనిసరిగా తగిన న్యాయం జరుగుతుందని చెప్పారు. ఆదోనిలో టిడిపి పూర్వ వైభవానికి కృషి చేస్తామని తెలిపారు. నాయకులు గుడిసె కృష్ణమ్మ, సూరం భాస్కర్ రెడ్డి, బసాపురం రామస్వామి, మైనార్టీ నాయకులు సౌదీ రావుఫ్, మాజీ కౌన్సిలర్ రామచంద్ర హాజరయ్యారు. అంతకుముందు టిడిపి కర్నూలు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి భూపాల్ చౌదరి, బుద్ధారెడ్డి, వెంకటేష్, రాముడు, సోమశేఖర్ రెడ్డి, గుడిసె శ్రీరాములు, షేక్షావలీ, మల్లికార్జున ఉత్సవానికి హాజరై బిటి.నాయుడు ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు.



బిటి.నాయుడును సన్మానిస్తున్న నాయకులు

తాగునీరు, విద్యపై ప్రత్యేక దృష్టి

- ఎంపిడిఒ కృష్ణమూర్తి, ఎంఇఒ సుదర్శన్‌రెడ్డి

ప్రజాశక్తి - నందవరం

వేసవి ప్రారంభం కావడంతో గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చూస్తామని, పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేశామని ఎంపిడిఒ కృష్ణమూర్తి, ఎంఇఒ సుదర్శన్ రెడ్డి తెలిపారు. గురువారం ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి లక్ష్మీదేవమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ఉన్నందున వివిధ శాఖలకు చెందిన అధికారులు ఎన్నికల సమావేశాలకు వెళ్లారని తెలిపారు. ఉన్న అధికారులందరిలో ఆయా గ్రామాల్లో ఏమైనా సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలన్నారు. గ్రామాల్లో తాగునీరు, వ్యవసాయానికి పగటిపూట విద్యుత్, ఆరోగ్యశాఖలో ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించినట్టు తెలిపారు. వైస్ ఎంపిపిలు నడిపి షేక్ సాహెబ్, ఆగ్నేశమ్మ, రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ అతావుల్లా, ఎఒ స్రవంతి, పంచాయతీ కార్యదర్శులు జయరాం, నౌసన్న, సర్పంచి వీరాస్వామి పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి - దేవనకొండ

ఎమ్మిగనూరు సాయి రామ్ ఆస్పత్రి సహకారంతో గురువారం మండలంలోని తెర్నేకల్ గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని సర్పంచి అరుణ్ కుమార్ తెలిపారు. వైద్య శిబిరంలో సుమారు 60 మంది గర్భిణులు, 110 మంది రోగులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. సాయిరాం ఆస్పత్రి అధినేత శివన్న, గర్భిణీ నిపుణులు డాక్టర్ సరిత, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ గోపినాథ్, క్లినికల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ వై.జయంతి, ల్యాబ్ టెక్నీషియన్స్, ఫార్మసి సిబ్బంది పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అవసరమైన గర్భిణులకు రూ.3 వేల విలువ చేసే స్కానింగ్ ఉచితంగా అందజేసి, ఆరోగ్యశ్రీ కింద కాన్పులు చేయిస్తామన్నారు. ఉప సర్పంచి సులోచనమ్మ, ఎంపిపి భర్త లుమాంబ, మాజీ ఎంపిటిసిలు చాప ఈరన్న, వాల్మీకి రాఘవేంద్ర, గ్రామ పెద్ద విసి.మాదన్న, వైసిపి నాయకులు ఏసేపు, నాగన్న, నరసప్ప, వైసిపి యువ నాయుకులు పులి నరేష్ పాల్గొన్నారు.



తాటాకు చప్పుళ్లకు భయపడం : సిపిఐ

ప్రజాశక్తి - నంద్యాల అర్బన్

రాష్ట్ర ప్రభుత్వం అరెస్టులతో సిపిఐ నాయకులను బెదిరించాలని అనుకుంటే పప్పులో కాలేసినట్లేనని, తాటాకు చప్పుళ్లకు భయపడబోమని ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్, పట్టణ కార్యదర్శి కె ప్రసాద్, సహాయ కార్యదర్శి జి సోమన్న, ఎఐటియుసి పట్టణ అధ్యక్షులు భూమని శ్రీనివాసులు పేర్కొన్నారు. సిపిఐ నాయకుల అరెస్టులకు నిరసనగా పట్టణ సమితి ఆధ్వర్యంలో గురువారం స్థానిక సంజీవనగర్ గేట్ సర్కిల్లో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ టిడ్కో గృహాలు త్వరగా పూర్తిచేసి లబ్ధిదారులకు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎం హబీబ్ బేగ్, హుస్సేనా్న, కలం భాష, దానం భాష, సాంబశివుడు, హుస్సేన్ భాష, రంగయ్య, కరీం, నాగార్జున, మద్దిలేటి, ఏసేపు తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి సంఘం జిల్లా ప్రధాన కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - నంద్యాల అర్బన్

నంద్యాల తాలూకా పోలీస్ స్టేషన్ ఎదురుగా గల పాత గార్డెన్ కేప్‌లోని కాంప్లెక్స్ రెండవ ఫ్లోర్‌లో వాల్మీకి సంఘం జిల్లా ప్రధాన కార్యాలయాన్నిఆ సంఘం నేతలు మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ లాలుస్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు బోయ పులికొండన్న, రాష్ట్ర నేత పరమటూరి శేఖర్‌లు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో టి.జి.నాగేశ్వరరావు, నారాయణ, మధు గోపాల్, జయరాం, కాశన్న, గోవిందు, ఆయా మండలాల నాయకులు, వాల్మీకులు పాల్గొన్నారు.

సమయపాలన తప్పనిసరి : డిఎల్‌పిఒ

ప్రజాశక్తి - రుద్రవరం

సచివాలయ సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించాలని డిఎల్‌పిఒ రాంబాబు సూచించారు. గురువారం మండలంలోని నరసాపురం సచివాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాలంటీర్లు వారంలో మూడుసార్లు బయోమెట్రిక్ హాజరు వెయ్యాలని సూచించారు. కార్యదర్శి జయ రామిరెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.


రికార్డులు తనిఖీ చేస్తున్న డిఎల్‌పిఒ

ఘనంగా ఆలయ వార్షికోత్సవం వేడుకలు

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

నంద్యాల మండలం పాండురంగాపురంలో వెలసిన రుక్మిణి సమేత పాండురంగ, వేణుగోపాల, గణపతి కామేశ్వరి, నంది సమేత కామేశ్వర, అభయాంజనేయ, సుబ్రహ్మణ్యేశ్వర, వీరభద్ర స్వామి వారి ఆలయ 30వ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారికి నవగ్రహ పూజలు అభిషేకాలు, అర్చనలు, హారతులు నిర్వహించారు. ఈ వార్షికోత్సవానికి నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ వేద పండితులు ఎమ్మెల్యేకు ఆశీర్వచనాలు అందించారు. రాత్రి స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.


ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

విఆర్‌ఎలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

ప్రజాశక్తి - బనగానపల్లె

రాష్ట్ర ప్రభుత్వం విఆర్‌ఏలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని విఆర్‌ఏల సంఘం జిల్లా అధ్యక్షులు నగేష్, జిల్లా కార్యదర్శి భూపాల్, సిఐటియు జిల్లా కార్యదర్శి సుధాకర్‌లు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని పాండురంగ స్వామి దేవస్థానంలో విఆర్‌ఏల సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీఆర్‌ఏలకు కనీస వేతనం రూ 26,000 ఇవ్వాలని, ఫేస్ యాప్‌ను రద్దు చేయాలని కోరారు. నామినీలను వీఆర్‌ఏలుగా గుర్తించాలని ,పేస్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. టిఏ, డిఏలను చెల్లించాలని కోరారు. నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, అర్హులను విఆర్వోలుగా ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిఎం ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే చలో విజయవాడ, అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు డివిజన్ కార్యదర్శి జేవి సుబ్బయ్య వీఆర్‌ఏల సంఘం మండల అధ్యక్షులు బాలుడు, నాయకులు నాయుడు, గౌస్, బాలమ్మ, లక్ష్మయ్య, మద్దిలేటి, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలి

- రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సుబ్బరాయుడు

ప్రజాశక్తి - బనగానపల్లె

యనకండ్ల గ్రామంలో జయ జ్యోతి సిమెంట్ ఫ్యాక్టరీకి రైల్వే లైన్‌కు భూమి కోల్పోయిన రైతులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సుబ్బరాయుడు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలో యనకండ్ల రైతులతో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. పోలీస్ పహారాలో రైతులను నిర్బంధించి భూసేకరణ చేయడం సమంజసం కాదన్నారు. ఫ్యాక్టరీకి భూములు ఇచ్చిన రైతుల పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రైతుల న్యాయమైన కోరికలు నెరవేర్చకపోతే రైతుల కోరిక మేరకు పరిహారం చెల్లించకపోతే రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు డివిజన్ కార్యదర్శి జెవి సుబ్బయ్య, రైతులు శ్రీనివాసులు, నాగసుబ్బయ్య, గౌడ్, మహేశ్వర రెడ్డి, నాగమ్మ, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

బీమా సౌకర్యం కల్పించండి

ప్రజాశక్తి - చాగలమర్రి

ప్రభుత్వ ప్రజా పంపిణీ వ్యవస్థలో రేషన్ పంపిణీ చేస్తున్న ఎండీయు ఆపరేటర్లకు, సహాయకులకు బీమా సౌకర్యాన్ని కల్పించాలని ఎండియు ఆపరేటర్లు, సహాయకులు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద వారు మాట్లాడుతూ రేషన్ పంపిణీ సమయంలో విధులు నిర్వహిస్తున్న ఆపరేటర్లు, సహాయకులకు సహజ మరణం సంభవించిన, ప్రమాదవశాత్తు మరణించిన వారికి బీమా సౌకర్యం కల్పించాలన్నారు. సహజ మరణానికి రెండు లక్షలు, ప్రమాదవశాత్తు మరణిస్తే ఐదు లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పించి, హెల్త్ కార్డులను కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసిల్దార్ విజయకుమార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. రేషన్ పంపిణీ చేస్తూ గుండెపోటుతో మరణించిన రంగస్వామికి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎండియు ఆపరేటర్లు మహబూబ్ షరీఫ్, గోపాల్, పాములేటి, నాగ రమేష్, లక్ష్మయ్య, మహబూబ్ బాషా, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

దేశ నాయకుల స్ఫూర్తితో మంచి పేరు తేవాలి

ప్రజాశక్తి - బేతంచర్ల : విద్యార్థులు దేశ నాయకుల స్ఫూర్తితో తమ తల్లిదండ్రులకు, గ్రామానికి, దేశానికి మంచి పేరు తేవాలని గోరుమానుకొండ సర్పంచి కోడే వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు సివి శ్రీనివాసులు అన్నారు. గురువారం మండల పరిధిలోని గోరుమానకొండ తాండ గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలకు దేశ నాయకులైన మహాత్మా గాంధీ, నెహ్రూ, అంబేద్కర్, సుభాష్ చంద్రబోస్, సర్వేపల్లి రాధాకృష్ణ, స్వామి వివేకానంద చిత్రపటాలను బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సందర్భంగా సర్పంచ్‌ను ప్రధానోపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు హేమ్లా నాయక్, పుల్లన్న నాయక్ శ్రీనివాసులు నాయక్ బాలు నాయక్ రవి నాయక్ హనుమంతు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినిలు సమాజ స్థితిగతులపై అవగాహన కలిగి ఉండాలి

బండి ఆత్మకూర్ : విద్యార్థినులు చదువుతోపాటు సమాజ శతకంతులను అవగాహన చేసుకోవాలని బండి ఆత్మకూరు వైద్యాధికారి డాక్టర్ భావన తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు చదువు పైన చట్టాల పైన వ్యక్తి గత పరిశుభ్రత పైన అవగాహన కల్పించారు. డాక్టర్ సవిత, వైద్య తదితరులు పాల్గొన్నారు.ఔ

జొన్న పంట కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

ప్రజాశక్తి - పాములపాడు : మండలంలోని మద్దూరు వాడాల గ్రామాలలో జొన్న పంట కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆత్మకూరు ఏడిఏ ఆంజనేయ తెలిపారు. మండల వ్యవసాయ అధికారి పనిశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు జొన్న పంట కొనుగోలు కేంద్రాలపై అవగాహన కల్పించారు. ఆర్ బికేల ద్వారా కనీస మద్దతు ధర 2,970 రూపాయలు లకు రైతుల పంట పొలాల వద్ద గాని ఇంటి వద్ద గాని నేరుగా కొనుగోలు చేస్తుందని ఆయన రైతులకు తెలిపారు. గోనెసంచులు అమాలి ఖర్చులు అన్నియు ప్రభుత్వమే భరిస్తుందని ఆయన తెలిపారు.

జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ ఉపాధి హాజరు కావాలి

ప్రజాశక్తి - పగిడ్యాల

జాబు కాడ ఉన్న ప్రతి కుటుంబం ఉపాధి కూలీలకు హాజరుకావాలని ఎంపీడీవో వెంకటరమణ కూలీలకు సూచించారు. గురువారం మండలంలోని బిరవోలు గ్రామంలో ఉపాధి కూలీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ ఈ సంవత్సరంలో 30 రోజులు పని చేయాలని ఆయన సూచించారు. పనిచేయకపోతే చావు కాదు రద్దయ్య అవకాశముందని ఆయన తెలిపారు. జాబ్ కార్డును ప్రతి కుటుంబానికి పనులు కల్పించే విధంగా వారు పనులకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని మేటీలకు ఆదేశించారు. ఏపీఓ మద్దిలేటి ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలి : టిడిపి

ప్రజాశక్తి - పాములపాడు: ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ను ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని టిడిపి తెలుగు యువత మండల అధ్యక్షులు మధు కృష్ణ డిమాండ్ చేశారు. ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలకు కోడు ఉన్నప్పటికీని వాలంటరీ లు వైసీపీ నాయకులు పింఛన్లను పంపిణీ చేస్తున్నారని అధికారులు పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. ఉస్మాన్ బాష, మై మాకర్ బాష, అబూ తదితరులు పాల్గొన్నారు.

5న పెన్షనర్ల సంఘం సమావేశం

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ నెల 5న బనగానపల్లి డివిజన్ స్థాయి ప్రభుత్వ పెన్షనర్ల సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు డివిజన్ అధ్యక్షులు ఐవి పక్కిరారెడ్డి , ప్రధాన కార్యదర్శి కూడా శంకర్ రెడ్డిలు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోనున్నామని, డివిజన్ పరిధిలోని పెన్షనర్లు అందరూ హాజరు కావాలని కోరారు.

ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రం చేయించండి : ఎంపిడిఒ

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకులను ప్రతి 15 రోజులకోసారి శుభ్రం చేయించాలని ఎంపీడీవో సుబ్బరాజు అన్నారు. గురువారం పంచాయతీ కార్యదర్శి, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లతో సమావేశం నిర్వహించారు. ఇఒఆర్‌డి తాహిర్ హుస్సేన్, ఆర్డబ్ల్యూఎస్ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

ప్రజాశక్తి - అవుకు

సమాజంలో జరుగుతున్న బాల్యవివాహాలు అరికట్టవలసిన బాధ్యత మనందరిపై ఉందని ఐసిడిఎస్ సిడిపిఒ ఉమామహేశ్వరమ్మ, అన్నారు. గురువారం పట్టణంలోని కేజీబీవీ పాఠశాలలో ఉప్పలపాడు పిహెచ్‌సి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని 'ఆడపిల్లల ప్రాముఖ్యత – లింగ నిష్పత్తి' అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ యమునా, వైద్యులు వినోద్ కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్ శివమ్మ, హెల్త్ సూపర్వైజర్లు, కేజీబీవీ ప్రిన్సిపల్ భారతి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

సచివాలయాలు, అంగన్వాడీ కేంద్రాన్ని ఎంపిడిఒ తనిఖీ

ప్రజాశక్తి - ఉయ్యాలవాడ

మండలంలోని పెద్దయమ్మనూరు, బోడెమ్మనూరు సచివాలయాలను, అంగన్వాడీ స్కూల్‌ను ఎంపీడీవో ఉమామహేశ్వరరావు గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బయోమెట్రిక్ అటెండెన్స్ అందరూ నిర్ణీత సమయంలోనే వేసినట్లు తెలిపారు. సచివాలయ సిబ్బంది విధిగా డ్రెస్‌కోడ్ పాటించాలన్నారు.


తనిఖీ చేస్తున్న ఎంపిడిఒ



టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి తరుపున ప్రచారం

ప్రజాశక్తి-గూడూరు

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అయిన టిడిపి భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డి ని గెలిపించుకుందామని గురువారం స్థానిక గూడూరు నగర పంచాయతీలో గొల్లవీధిలో ఇంటింటికి ప్రచారం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్నూలు పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి చరణ్ కుమార్ కెడిసిసి బ్యాంకు మాజీ చైర్మన్ రాజారెడ్డి మాజీ నీటి సంఘం అధ్యక్షులు చెట్టుకింద మద్దిలేటి మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలు ఉద్యోగస్తులు కార్మికులు చాలా ఇబ్బంది పడుతున్నారని ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే విద్యావంతులు ఉపాధ్యాయులు పట్టభద్రులు అందరు కలిసి టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మొదటి ప్రధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు పట్టణ తెలుగు యువత ఉపాధ్యక్షులు వై నాగరాజు, వడ్డే నాగేష్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అయ్యవారి నాయుడు, టి నాగరాజు, చెట్టుకింద నారాయణ, బివి కిషోర్ వర్మ రేవుల రామకృష్ణ, పిక్కిలి శేఖర్, హనుమంతు, కుర్ర వెంకటరాముడు, బి రాజు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.


కర్నూలు మండలంలో ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు

టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని గెలిపించాలని టిడిపి మండల కన్వీనర్ వెంకటేష్ నాయుడు అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ఆధ్వర్యంలో కర్నూలు రూరల్ మండలం దేవమాడ, దొడ్డిపాడు, పూలతోట, గొందిపర్ల , ఈ తాండ్రపాడు గ్రామాలలో సచివాలయాల్లో, స్కూళ్లలో, హై స్కూలులో, అంగన్వాడి కేంద్రాలలో, బ్యాంకులలోని పట్టభద్ర ఓటర్లను కలసి ప్రచారం నిర్వహించారు. భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటును ఇచ్చి గెలిపించాలని పట్టభద్ర ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కర్నూలు పార్లమెంటు టిడిపి మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు ఎం.సయ్యద్, టిడిపి కర్నూలు మండల ఉపాధ్యక్షులు ఎంజి నాగరాజు, గొందిపర్ల గ్రామ ఉపసర్పంచ్ తిమ్మారెడ్డి, కర్నూలు మండలం తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ నాయకులు బషీర్ పాల్గొన్నారు.

గ్రూప్ 2,3లకు సిపిటిని రద్దు చేయాలి

గ్రూప్ 2 నోటిఫికేషన్ ను వెంటనే విడుదల చేయాలి

ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె. శ్రీనివాసులు

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్

ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఎపిపిఎస్‌సి గ్రూప్ 2,3 ఉద్యోగ అభ్యర్థులకు కంప్యూటర్ ప్రొఫైసియన్స్ టెస్ట్‌లి (సిపిటి)పేరుతూ నిరుద్యోగులను ఇబ్బందిలకు గురించేయడం సరైంది కాదని వెంటనే రద్దు చేయాలని ఎఐవైఎఫ్ఐఫ్ జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. గురువారం సిఆర్ భవన్‌లో జరిగిన ముఖ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రూప్2 లో అదనంగా సిపిటి అర్హత సాధించాలని రాష్ట్ర ప్రభుత్వం జిఒ నెంబర్ 26ను తెచ్చిందన్నారు. యువతను నిరుత్సాహ పరిచేవిధంగా ఉందన్నారు. ఇప్పటికే గ్రూప్ 2 లో ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలుఉంటాయని, ఎపిపిఎస్‌సి ప్రకటించిందని, ఇలాగ తెలంగాణాలో కూడా లేదని, కానీ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులు పాత పద్ధతిని ఎపిపిఎస్‌సి అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పోస్టుల భర్తీలో కాలయాపన చేయాడానికి అదనపు ఆదాయం కోసం ఈ విధానాలను ఎంచుకుందని అన్నారు. ఇప్పటికే ఉద్యోగ నోటిఫికేషన్లు లేక ప్రతి సంవత్సరం జనవరి నెలలో వస్తుందన్న జాబ్‌క్యాలెండర్ రాక



ప్రభుత్వం ఏర్పడి నాలుగు సంవత్సరాలు కావస్తున్నా ఒక్క డిఎస్‌సి నోటిఫికేషన్ కూడాఇవ్వక పోవడంతో యువత నిరుస్తాహంలో వున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం యువత వ్యతిరేక విధానాలను వెనక్కు తీసుకొని, గ్రూప్ 2 నోటిఫికేషన్, డిఎస్‌సి నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ నగర కార్యదర్శి భీసన్న, నగర ఉపాధ్యక్షులు చంటి, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న తదితరులు పాల్గొన్నారు.

నాగరాజు తరుపున ప్రచారం

ప్రజాశక్తి-పత్తికొండ..

పిడిఎఫ్ బలపరిచిన పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థులు పోతుల నాగరాజు కత్తి నరసింహారెడ్డిలను గెలిపించాలని సిఐటియు మండల కార్యదర్శి గోపాల్ కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి రమేష్, పిఎన్ఎం జిల్లా నాయకులు కాశి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పెద్దహుల్తి సురేంద్ర, సిఐటియు మండల అధ్యక్షుడు కాశీ విశ్వనాథం కోరారు. గురువారం పత్తికొండ పట్టణంలోని వైష్ణవి డిగ్రీ , ప్రతిభ డిగ్రీ కళాశాల, ఎవిఆర్ ,శిరిడి సాయి స్కూళ్లలో ఉపాధ్యాయులకు పిడిఎఫ్ బలపరిచిన అభ్యర్థుల కరపత్రాలను అందజేసి , పోతుల నాగరాజు కత్తి నరసింహారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. చట్ట సభలలో ప్రశ్నించే గొంతులను ఎన్నుకోవాలని సమస్యలపై నిరంతరంగా పోరాడే వారిని గెలిపించుకోవాలని అన్నారు.

పోతుల నాగరాజును గెలిపించండి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : పశ్చిమ రాయలసీమ పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు సీరియల్ నెంబర్ 27 పోతుల నాగరాజు (1)మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి అత్యంత మెజారిటీతో గెలిపించాలని కోరుతూ కర్నూలు నగరంలో ఇంటింటి ప్రచారాన్ని పట్టణ పౌర సంక్షేమ సంఘము కర్నూలు సిటీ కన్వీనర్, జాతీయ సంఘం నగర ప్రధాన కార్యదర్శి ఎద్దుల వెంకటేష్ నాయకత్వంలో నిర్వహించారు. ప్రజల పక్షాన నిరంతరం పోరాడే నాయకులను గెలిపించాలని కోరారు.


పిడిఎఫ్ అభ్యర్థుల తరుపున పత్తికొండలో ప్రచారం చేస్తున్న ఆయా సంఘాల నాయకులు

గుండె జబ్బుల పై అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

గుండె జబ్బుపై పజలకు, విద్యార్థిని, విద్యార్థులకు పాఠశాల పిల్లలు, కళాశాలలో యువతకు, సి పిఆర్ టెస్టు పై ప్రభుత్యం అవగాహణ కల్పించాలని ప్రజా పరిరక్షణ సమితి అధ్యక్షులు కె. బలరాం డిమాండ్ చేశారు. గురువారం నరంలోని సమితి కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు గుండె జబ్బుల పై ప్రభుత్యం అవగాహణ సదస్సులు ఏర్పాటు చేయాలని కోరారు. గుండె జబ్బులపై సిపిఆర్ టెస్టుపై ప్రభుత్యం ప్రత్యేక శ్రద్ద తీసుకొవాలన్నారు. దుర్వినియోగంగా, మందులు వాడటం, వ్యవసాయ క్రిమి సంహారక మందులు వాడటం, వాటర్ ప్లాంట్ తినుబండరాలను, వాహన కాలుష్యం పై అధికారులు పర్యేక్షించి, అందులో ప్రమాదకరమైన పరిస్థితులకు దారి తీయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా పరిరక్షణ సమితి అధినేతలు డేవిడ్ పురుషోత్తమ, శివమణి, గజపతి, మహారాజు, ఎం రావిప్రసద్, రవి కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

ఉరుసులో దాహం తీర్చిన నేతలకు రుణపడి ఉంటాం

ప్రజాశక్తి-సి బెళగల్

సి బెళగల్ మండలం బురాన్ దొడ్డి గోకారమయ్య ఉరుసు సందర్భంగా నేతలు మాజీ కేంద్ర మంత్రి జయసూర్య ప్రకాష్ రెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్, కోడుమూరు వైసిపి ఇంచార్జి కోట్ల హర్షవర్ధన్ రెడ్డిలు దృష్టి సారించి భక్తులకు, ప్రజలకు, బంధువులకు తాగునీటి దాహం తీర్చినందుకు రుణపడి ఉంటామని గ్రామ పెద్దలు, గ్రామస్తులు మీడియాలో పేర్కొన్నారు. గురువారం ఉరుసు పారు వేట ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ వారం క్రితం ఉరుసు సందర్భంగా పార్టీల వారీగా నేతలను ఆహ్వానించామని, ఇక్కడే తాగునిటీ కొరత ఏర్పడే అవకాశం ఉందని తెలుపగా తక్షణ చర్యలు చేపట్టి కుంటకు నీళ్ల తెప్పించారని అన్నారు. దీంతో ఉరుసులో తాగునిటీ సమస్య రాలేదని రుణపడి ఉన్నామని పేర్కొన్నారు.

4లోగా ఇకెవైసి చేయించుకోవాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రబీ ఈ–క్రాప్ బుకింగ్ చేసుకున్న ప్రతి రైతు తప్పనిసరిగా ఇకెవైసి ఈ నెల 4వ తేదీలోగా చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం 2,31,542 ఎకరాల సాగు భూమికి ఈ క్రాప్ బుకింగ్ నమోదయిందన్నారు. ఇందులో 2,11,496 ఎకరాలు ఇకెవైసి పూర్తి చేశామన్నారు. మిగిలి ఉన్న 5,866 మంది రైతులు త్వరితగతిన ముందుకు వచ్చి ఇకెవైసిని రైతు భరోసా కేంద్రాలలో పూర్తి చేసుకొని వ్యవసాయ అనుబంధ పథకాల లబ్ధి పొందాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

అప్పటి కేసును కొట్టేయలేం : హైకోర్టు

ప్రజాశక్తి–అమరావతి

నెల్లూరు–ప్రకాశం–చిత్తూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుంచి 2017లో ఎమ్మెల్సీగా వై శ్రీనివాసులురెడ్డి ఎన్నికను సవాల్ చేసిన పిటిషన్‌ను కొట్టేయాలని ఆయన దాఖలు వ్యాజ్యాన్ని హైకోర్టు కొట్టేసింది. ఆయన ఎన్నికను సవాల్ చేస్తూ పట్టాభిరామిరెడ్డి దాఖలు చేసిన ఎన్నికల పిటిషన్‌ను కొట్టేయాలన్న శ్రీనివాసులురెడ్డి అనుబంధ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. తిరిగి ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిందని చెప్పి గత ఎన్నికపై దాఖలైన పిటిషన్‌ను నిరర్ధకంగా ప్రకటించలేమని ప్రకటించింది.

క్రిమినల్ కేసు ఉన్న విషయాన్ని శ్రీనివాసులురెడ్డి గోప్యంగా ఉంచి గత ఎన్నికల్లో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారని పట్టాభిరామిరెడ్డి ఆరోపణ. దీనిని కొట్టేయాలని శ్రీనివాలురెడ్డి వేసిన పిటిషన్‌ను కొట్టేస్తూ న్యాయమూర్తి జస్టిస్ డివిఎస్ఎస్ సోమయాజులు ఉత్తర్వులు జారీ చేశారు. తాజాగా ఎన్నికల కమిషన్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేసినందున గత ఎన్నికలపై పట్టాభి పిటిషన్‌ను కొట్టేయాలన్న అభ్యర్థనను తోసిపుచ్చారు. ఆరోపణలపై చట్ట ప్రకారం విచారణ చేసి తీర్పు చెబుతామని ప్రకటించారు.

హోంగార్డులకు ఊరట

పోలీస్ కానిస్టేబుల్ నియామక ప్రక్రియలో హోంగార్డులను ప్రత్యేక కేటగిరిగా పరిగణించాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రిలిమ్స్ మెరిట్ ఆధారంగా దేహదారుఢ్య పరీక్షకు వారిని అనుమతించాలంది. ఈ మేరకు పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డుకు జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు ఉత్తర్వులు జారీ చేశారు. తమను ప్రత్యేక క్యాటగిరిగా పరిగణించేలా ఉత్తర్వులు ఇవ్వాలంటూ గుంటూరు జిల్లాకు చెందిన హోంగార్డులు చింతా గోపి ఇతరులు వేసిన పిటిషన్‌లో ఈ ఉత్తర్వులు వెలువడ్డాయి. పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు జారీ చేసిన నోటిఫికేషన్‌లో ఒసిలకు 80 శాతం, ఒబిసిలకు 70 శాతం, ఎస్‌సి, ఎస్‌టిలకు 60 మార్కులు కటాఫ్‌గా నిర్ణయించి, ఆ మేర దేహదారుఢ్య పరీక్షకు ఎంపిక చేశారని పిటిషనర్ న్యాయవాది హైకోర్టు దృష్టికి తెచ్చారు.

దీనిపై హైకోర్టు స్పందిస్తూ... హోంగార్డులను ప్రత్యేక కేటగిరిగా పరిగణించి కటాఫ్ మార్కులతో సంబంధం లేకుండా ప్రిలిమ్స్ మెరిట్ ఆధారంగా వారిని దేహదారుఢ్య పరీక్షలకు అనుమతిం చాలని బోర్డును ఆదేశించింది. విచారణను 2 వారాలకు వాయిదా వేశారు. ఈలోగా కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులను ఆదేశించింది.

రూ.1,702 కోట్ల బకాయిలు ఇవ్వండి

- పౌర సరఫరాలశాఖ మంత్రి నాగేశ్వరరావు

ప్రజాశక్తి–న్యూఢిల్లీ బ్యూరో

2012–18కి సంబంధించి రాష్ట్రానికి రావాల్సిన రూ.1,702 కోట్ల బకాయిలను ఇవ్వాలని కేంద్ర మంత్రి పియూష్ గోయల్‌ను రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు కోరారు. గురువారం ఎపి భవన్‌లోని గురజాడ కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మంత్రి నాగేశ్వరరావు మాట్లాడారు. అన్ని రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంతాల పౌర సరఫరాల శాఖ మంత్రుల సమావేశంలో కేంద్ర మంత్రి పియూష్ గోయల్‌ను కలిశానన్నారు. రాష్ట్రానికి సంబంధించి పెండింగ్‌లోని అంశాలపై చర్చించామన్నారు. స్మార్ట్ పిడిఎస్‌లో భాగంగా దేశంలోనే మొదటి కమాండ్ కంట్రోల్ రూమ్ (సిసిఆర్) ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేశామని తెలిపారు. సిసిఆర్‌ల ద్వారా ధాన్యం పొలం నుంచి బియ్యంగా రేషన్ షాప్‌లను చేరేదాకా జియో–ట్యాగ్‌ల ద్వారా ట్రాక్ చేయబడుతుందని తెలియజేశారు. రైస్ మిల్లుల్లో సిసిటివి కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా అవినీతి, కల్తీని నివారించగలుగుతున్నామని పేర్కొన్నారు.

ప్రజాశక్తి
శుక్రవారం 3 మార్చి 2023
5
నంద్యాల





మిర్చి యార్డును ప్రారంభిస్తున్న కలెక్టర్

ఐసిడిఎస్ ప్రాజెక్టుల పునర్వ్యవస్థీకరణ

- ఉన్నవి కుదింపు - ఇక నుంచి నియోజకవర్గాల వారీగా..
- ఒక్కో ప్రాజెక్టు కింద 250 పైనే అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ
- సిబ్బందిపై మరింత పని భారం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఐసిడిఎస్ ప్రాజెక్టుల పునర్వ్యవస్థీకరణకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇక నుండి నియోజకవర్గాల వారిగా ఐసిడిఎస్ ప్రాజెక్టులు మారనున్నాయి. పాలన సౌలభ్యం, విస్తృత సేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు జీవో 2 వివరిస్తున్నప్పటికి ఆచరణలో అందుకు భిన్నంగా ఉంది. ప్రస్తుతం ఉన్న ఐసిడిఎస్ ప్రాజెక్టులను ఆయా నియోజకవర్గాల వారిగా ఏర్పాటు చేసేందుకు అన్ని చర్యలు ప్రభుత్వం తీసుకుంది. తద్వారా కొన్ని ఐసిడిఎస్ ప్రాజెక్టులు కనుమరుగవడంతో పాటు సిడిపిఒల సంఖ్యను కూడా కుదించబోతున్నారు. ఉమ్మడి జిల్లా కర్నూలు, నంద్యాలలో 4 ఐసిడిఎస్ ప్రాజెక్టులు కనుమరుగు కానున్నాయి.

కర్నూలు జిల్లాలో కర్నూలు రూరల్, ఆదోని రూరల్ తీసివేసి మంత్రాలయం, వెల్దుర్తిలో కొత్త ప్రాజెక్ట్‌లు ఏర్పాటు చేసి అంగన్వాడీ కేంద్రాలను సర్దుబాటు చేయనున్నారు. నంద్యాల జిల్లాలో 8 ప్రాజెక్టులున్నాయి. నియోజకవర్గాల వారిగా పునర్వ్యవస్థీకరిస్తుండడంతో నంద్యాల రూరల్ ప్రాజెక్టు, కోవెలకుంట్ల ప్రాజెక్టులను ఎత్తివేసి అంగన్వాడి కేంద్రాలను ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో ఉన్న ఐసిడిఎస్ ప్రాజెక్టులలో విలీనం చేయనున్నారు. నంద్యాల రూరల్‌ను నంద్యాల మున్సిపాలిటీ, నంద్యాల, గోస్పాడు, నంద్యాల మండలం, గోస్పాడు, పాణ్యం, గడివేముల మండలాల పరిధిలో ఉన్న 295 అంగన్వాడీ కేంద్రాలను ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టు కిందికి తీసుకురాబోతున్నారు. అలాగే ఆళ్లగడ్డ నగర పంచాయతీ, చాగలమర్రి, ఉయ్యాలవాడ, దొర్నిపాడు, సిరివెళ్ల, రుద్రవరం మండలాల పరిధిలో ఉన్న 309 అంగన్వాడీ సెంటర్లను కలిపి ఒక ప్రాజెక్టుగా, బనగానపల్లె, అవుకు, కోవెలకుంట్ల, సంజామల, కొలిమిగుండ్ల మండలాల పరిధిలో ఉన్న 274 అంగన్వాడీ కేంద్రాలను కలిపి ఒక ప్రాజెక్టుగా ఏర్పాటు చేయబోతున్నారు. ఆత్మకూరు కింద ఆత్మకూరు నగర పంచాయతీ, శ్రీశైలం, వెలుగోడు, బండి ఆత్మకూరు, మహానంది మండలాల పరిధిలో ఉన్న 250 కేంద్రాలు కలిపి ఒక ప్రాజెక్టుగా, నందికొట్కూరు నగర పంచాయతీ, పగిద్యాల, జూపాడుబంగ్లా, పాములపాడు, కొత్తపల్లి, మిడుతూరు మండలాల పరిధిలో ఉన్న 285 అంగన్వాడీ కేంద్రాలను ఒక ప్రాజెక్టుగా ఏర్పాటు చేయబోతున్నారు. డోన్ అర్బన్, ప్యాపిలి, బేతంచెర్ల మండలాల్లోని 248 అంగన్వాడీ కేంద్రాలను ఒక ప్రాజెక్టుగా ఏర్పాటు చేయబోతున్నారు. ఒక్కో ప్రాజెక్టు కింద 150 నుండి 200 లోపు అంగన్వాడీ కేంద్రాలను చేర్చి పాలనను సక్రమంగా చేపట్టడానికే పునర్వ్యవస్థీకరణ చేపడుతున్నట్లు స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు చెప్తున్నారు. కానీ నంద్యాల జిల్లాలో ఒక్కో ప్రాజెక్టు కింద 250 నుండి 300 వరకు అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ జరుగుతుంది. నంద్యాల ప్రాజెక్ట్ కింద 295, ఆళ్లగడ్డ 309, బనగానపల్లె 274, డోన్ 248, నందికొట్కూరు 285, ఆత్మకూరు 250 అంగన్వాడీ కేంద్రాలను విలీనం చేశారు. ఒక్కో ప్రాజెక్ట్ కింద దాదాపు 250 అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ ఉండబోతుంది. జిల్లాలో అదనంగా మరో 2 ఐసిడిఎస్ ప్రాజెక్టులను ఏర్పాటు చేయాల్సి ఉండగా, వాటిని కుదించి పని భారం పెంచారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కేంద్రాల నిర్వహణ, పిల్లలకు పౌష్టికాహారం అందించడం, గర్భవతులకు, బాలింతలకు రక్తహీనతను అరికట్టడం, వారికి కావలసిన పోషణను అందించడం కూడా కష్ట సాధ్యమవుతుంది. సిడిపిఒల సంఖ్య తగ్గడంతో పాటు, పర్యవేక్షణ లోపించే అవకాశం లేక పోలేదనే చర్చ జరుగుతుంది. ప్రాజెక్టులపై స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఉద్యోగులు కూడా అసంతృప్తితో పాటు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సిడిపిఒల సంఖ్యను రాష్ట్రవ్యాప్తంగా కుదించే ప్రయత్నం జరుగు తుండడంతో పాటు ఉన్న సిబ్బందిపై పని భారం పెరిగే అవకాశం ఉంది.

జిల్లాలో అదనంగా 2 ప్రాజెక్టులను ఏర్పాటు చేయాలి



జిల్లాలో ఉన్న రెండు ప్రాజెక్టులను తీసివేయడం ద్వారా మిగిలిన ప్రాజెక్టులలో పని భారం పెరుగుతుంది. పని భారం తగ్గించడం కోసం 150 నుంచి 200 లోపు ఉన్న అంగన్వాడీ కేంద్రాలను కలిపి ఒక ప్రాజెక్టుగా ఏర్పాటు చేసి నియోజకవర్గాల వారిగా ప్రాజెక్టులకు పునర్వ్యవస్థీకరణ చేస్తున్నామని చెప్పారు. ఆచరణలో చూస్తే ఒక్కో ప్రాజెక్టు కింద 250 పైన అంగన్వాడీ కేంద్రాలు రావడంతో సిబ్బందిపై పనిభారం పెరుగుతుంది. అందువలన నంద్యాల జిల్లాకు మరో 2 ఐసిడిఎస్ ప్రాజెక్టులను అదనంగా ఏర్పాటు చేయాలి.

- కెఎండి.గౌస్, సిఐటియు నగర కార్యదర్శి.

మిర్చి యార్డ్ ప్రారంభం

- రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్
- మిర్చి క్రయ విక్రయాలు చేపట్టిన అధికారులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల పట్టణంలోని టెక్కె మార్కెట్ యార్డులో మిర్చి యార్డును జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ మార్కెట్ యార్డ్ చైర్మన్ మహేశ్వర్ రెడ్డి, యార్డ్ సెక్రటరీ కల్పన తో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నంద్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మిర్చి యార్డును రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇక్కడ పండించిన మిర్చిని గుంటూరు మిర్చి యార్డుకు ఇక నుంచి తీసుకెళ్లాల్సిన అవసరం లేదని, నంద్యాలలోనే అమ్ముకోవచ్చున్నారు. దళారీ వ్యవస్థకు చోటు లేకుండా నేరుగా రైతులే మిర్చి యార్డులో ట్రేడర్ల ద్వారా అమ్ముకోవచ్చని తెలిపారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో 45 వేల ఎకరాల్లో మిర్చి సాగు అవుతుందని అన్నారు. గుంటూరు మిర్చి యార్డ్‌లో 250 రూపాయలు రేటు ఉందని, ఇక్కడ మార్కెట్లో రూ.225 నుండి 285 వరకు పోవడం సంతోషంగా ఉందన్నారు. సోమ, బుధ, శుక్రవారం మూడు రోజులు మిర్చి యార్డులో మిర్చి కొనుగోళ్లు జరుగుతాయన్నారు. మార్కెట్ యార్డ్ సెక్రటరీ మాట్లాడుతూ మిర్చి యార్డ్‌ను ప్రారంభించడంతో అనేక మంది రైతులు మార్కెట్‌ను పరిశీలనకు, మిర్చి ధరల కోసం వచ్చారని, ఇక్కడి పరిస్థితి చూసిన తర్వాత మిగిలిన మిర్చి రైతులు కూడా తమ పండించిన మిర్చిని మార్కెట్‌కు తెస్తామని చెప్పారన్నారు. నేటి నుండి కొనుగోలు పెరుగుతాయని, మార్కెట్‌కు వచ్చే రైతులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామన్నారు. అంతకు ముందు మార్కెట్‌కు రైతులు తెచ్చిన మిర్చిని కలెక్టర్ పరిశీలించి వేలంపాటను ప్రారంభించారు. దాదాపు 10 మంది రైతులు మిర్చిని మార్కెట్‌కు తీసుకురాగా ముగ్గురు గిట్టుబాటు ధర రాకపోవడంతో మిర్చిని అమ్మలేదు. మిగిలిన రైతులు మిర్చిని అమ్ముకున్నారు. మిర్చి అమ్మకాలు ప్రారంభం రోజు 9 మంది ట్రేడర్స్, కమిషన్ ఏజెంట్లు వేలంలో పాల్గొన్నారు. మొదటి రోజే రూ.200పైన ధర పలకడం బాగానే ఉన్నప్పటికీ తాము తెచ్చిన మిర్చి లోడింగ్ చార్జీల వరకే రైతులకు పరిమితం చేయాలని, కాట, అన్ లోడింగ్ చార్జీలు కూడా చెల్లించాలంటే భారం అవుతుందని రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

పిడిఎఫ్ అభ్యర్థుల గెలుపునకు కృషి

- ఏపి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి



మాట్లాడుతున్న ఏపి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి

ప్రజాశక్తి - ఆత్మకూర్

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులు పోతుల నాగరాజును, కత్తి నరసింహా రెడ్డిలను గెలిపించాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ప్రభాకర్ రెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని సుదర్శన్ వర్మ భవనంలో ఎమ్మెల్సీ ఎన్నికల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సిపిఎస్ రద్దు చేస్తానని, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తానని, స్కీం వర్కర్స్ కార్మికుల వేతనాలను 26 వేలకు పెంచుతామని వాగ్దానం చేసి అధికారులకు వచ్చిన తర్వాత మాట తప్పడం జరుగుతుందని వారు ఆరోపించారు. రాష్ట్రంలో ఉన్న ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యోగులకు నెలనెలా జీతాలు ఇవ్వలేని దౌర్భాగ్యం పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడిందని వారు ఆరోపించారు, నిరుద్యోగులకు భరోసా కల్పించడం విఫలమయ్యారని వారు తెలిపారు. ప్రధాన ప్రతిపక్షం టిడిపి అధికార దాహం కోసం తాపత్రయం తప్ప అధికారంలోకి వస్తే సిపిఎస్ రద్దు చేస్తామని, ఖాళీ ఉద్యోగాలు భర్తీ చేస్తామని, ధరలు తగ్గిస్తామని, నిరుద్యో గులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఎక్కడ చెప్పడం లేదని వారు పేర్కొన్నారు. నిఖచ్చిగా ఉద్యోగ, కార్మికుల హక్కుల కోసం శాసన మండ లిలో గొంతెత్తి మాట్లాడే పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు ఏ.రణధీర్, పాత్రికేయులు జోషఫ్ చంద్ర శేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శిలు నరసింహ నాయక్, స్వాములు, సిఐటియు పట్టణ కార్యదర్శి డి. రామ్ నాయక్, సిఐటియు మండల కార్యదర్శి భాస్కర్, రైతు సంఘం నాయకులు నాగేంద్రుడు, మా బాష, సంజీవ రాయుడు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి సుధాకర్, ఉపాధ్యక్షులు సామన్న, పట్టణ పౌర సమాఖ్య నాయకులు ఏ సురేంద్ర, వృత్తిదారుల సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, ఆవాజ్ నాయకులు రఫీ, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రామదాసు, బీసీ సంఘం నాయకులు రఘు రాముడు, ప్రసాద్, ఎస్ఎఫ్ఐ నాయకులు దినేష్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. **నందికొట్కూరు :** పోతుల నాగరాజును, కత్తి నరసింహా రెడ్డిలను గెలిపించాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. నందికొట్కూరు భరత్ కాంప్లెక్స్‌లో ప్రజా సంఘాల కార్యకర్తల సమావేశం పి పకీర్ సాహెబ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసే వ్యక్తులను గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో **(మిగతా 6లో...)**

పెంచిన గ్యాస్ ధర తగ్గించాలి : సిపిఎం



నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వి.యేసురత్నం

ప్రజాశక్తి - ఆత్మకూర్

కేంద్ర బిజెపి ప్రభుత్వం గృహ వినియోగానికి ఉపయోగించే ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్ ధర రు.50, వాణిజ్య సిలెండర్ రూ.350 పెంచడాన్ని వ్యతిరేకిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్‌టిసి బస్టాండ్ ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి. ఏసురత్నం, పట్టణ కార్యదర్శి ఏ.రణధీర్, మండల కార్యదర్శి నరసింహ నాయక్‌లు మాట్లాడుతూ ఈశాన్య రాష్ట్రాల్లో ఎన్నికలు ముగియగానే వంటగ్యాస్ సిలిండర్ ధరలు ఆకాశాన్నంటాయన్నారు. రెండు నెలల వ్యవధిలో రెండు సార్లు పెంచడం దారుణం అన్నారు. 3 సంవత్సరాల క్రితం వరకు రు.417 ఉన్న డొమెస్టిక్ గ్యాస్ సిలెండర్ ధర నేడు రు.1155కు పెరిగిందన్నారు. ప్రభుత్వం సబ్సిడీ జమను రెండు సంవత్సరాల నుండి నిలిపివేసిందన్నారు. ఇప్పటికే గృహ వినియోగానికి సబ్సిడీ క్రింద ఇచ్చే సిలెండర్ల సంఖ్య కుదించారు. ఆర్థిక మాంద్యం వలన చితికిపోతున్న స్వయం ఉపాధి మరింత దుర్భరస్థితికి చేరుకుంటుం దని అన్నారు. ఉపాధి లేక, వేతనాలు చాలక ద్రవ్యోల్బణం పెరిగిపోతున్న నేపథ్యంలో ధరలు నియంత్రించాల్సిన ప్రభుత్వం మూలిగే నక్కపై తాటి పండులా భారాలు మోపడం గర్హనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు డి స్వామన్న, టి.వెంకటేశ్వరరావు డి. రామ్ నాయక్, ఏ. సురేంద్ర, మాబాష, శివమ్మ, సుధాకర్, దినేష్,నాయకులు గణపతి, ప్రేమ్, శివుడు, మల్లయ్య, నవీను,ధనుంజయ,నబిషా,, శివ, తదితరులు పాల్గొన్నారు. **శ్రీశైలం :** గ్యాస్, పెట్రోల్, డీజిల్, ధరలు తగ్గించాలని ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు. వై ఆశీర్వాదం డిమాండ్ చేశారు. శ్రీశైలం ప్రాజెక్టు కాలనీ స్థానిక భగత్ సింగ్ గ్రంథాలయంలో ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు వై ఆశీర్వాదం మాట్లాడారు. ప్రజలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యవసర సరుకులను గ్యాస్, పెట్రోల్, డీజిల్ పన్నుల భారాన్ని పెంచి ప్రజల నడ్డి విరిస్తున్నారన్నారు. తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన ధరలు తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు మండల అధ్యక్షుడు వై శీను, పి మల్లికార్జున, ఆటోమొబైల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు కార్యదర్శిఏ బెనహర్, ఎస్ కే వలి, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు. **పాములపాడు :** పెంచిన గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలని సిపిఎం మండల కార్యదర్శి సామన్న, నాయకులు వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. నిత్యవసర వస్తువులు పెరగడంతో జీవనం సాగించేందుకు సామాన్యులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.



ఎస్సీ కాలనీలో పైపులైన్ నిర్మాణం పనులు చేయిస్తున్న సర్పంచి కోనేటి దానం

తాగునీటి సరఫరా పైపులైన్ ఏర్పాటు

ప్రజాశక్తి - రుద్రవరం : మండలంలోని పేరూరు గ్రామ పంచాయతీ పరిధిలోని బి.నారెడ్డిపల్లి ఎస్సీ కాలనీలో తాగునీటి సరఫరా కోసం పైపులైన్ ఏర్పాటు చేసినట్లు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రమోద్, సర్పంచి కోనేటి దేవదానం తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ ఇటీవల ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కాలనీలో ఆయన పర్యటిస్తున్న సందర్భంగా కాలనీవాసులు తాగునీటి కోసం పైపులైన్ ఏర్పాటు చేసి కొళాయిలు ఏర్పాటు చేయాలని కోరారన్నారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే మండల పరిషత్ నిధుల నుంచి రూ.1,50,000 కేటాయించడంతో ఎస్సీ కాలనీలో పైపులైను ఏర్పాటు చేసి కుళాయిలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఆలయంలో అదనపు నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి - నంద్యాల : నంద్యాలోని సుంకుల పరమేశ్వరి దేవాలయంలో అదనపు నిర్మాణానికి గురువారం దేవస్థాన కమిటీ చైర్మన్ డాక్టర్ గుర్రాల రవికృష్ణ, గౌరవ అధ్యక్షులు గోపిశెట్టి వెంకటసుబ్బయ్య, ఉపాధ్యక్షులు నరసింహయ్య, ఆలయ కమిటీ సభ్యులు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఆలయ పూజారి వేణుగోపాల శర్మ, పురోహితులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచి వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, టిడిపి నాయకులు వెంకటయ్య పార్టీని వీడి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నివాసంలో వెంకటాపురం మాజీ సర్పంచ్ వెంకటయ్యతో పాటు మరో 10 కుటుంబాలు టీడీపీని వీడి వైసిపిలో చేరాయి. వీరికి ఎమ్మెల్యే వైసిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో చేరిన వారందరికీ సముచిత స్థానాన్ని కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి వెంకటాపురం నాయకులు తూర్పుంటి శ్రీనివాస్ రెడ్డి, చక్రపాణి రెడ్డి, చిన్న వెంకట రెడ్డి, రామేశ్వర రెడ్డి, నరేంద్ర రెడ్డి, డి.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



టిడిపి నాయకులకు వైసిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

మోహిని అలంకారంలో జ్వాలా నరసింహ స్వామి

- దిగువలో స్వర్ణ శేష వాహనంపై ప్రహ్లాద వరద స్వామి
- పూజలు నిర్వహించిన ఆర్‌డిఒ, తహశీల్దార్

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఎగువ అహోబిలంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం రాత్రి ఉత్సవ మూర్తి జ్వాల నరసింహ స్వామి శరభవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ఉత్సవమూర్తిని మోహిని అలంకారంలో అలంకరించి అర్చకులు లక్ష్మీనరసింహ చార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అహోబిల మాడ వీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు. మధ్యాహ్నం ఉత్సవ మూర్తులకు పంచామృత అభిషేకం చేశారు. రాత్రి ఉత్సవ మూర్తిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించిన అనంతరం శరభ వాహనంపై ఆశీనులను చేసి గ్రామోత్సవం నిర్వహించారు.



పూజలు నిర్వహిస్తున్న ఆర్డీవో, తహశీల్దార్

దిగువ అహోబిలంలో : దిగువ అహోబిలంలో ఉదయం ఉత్సవ మూర్తులు అహోబిలేసుడు ఉభయ దేవేరులతో స్వర్ణ శేష వాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చారు. స్వామి, అమ్మవార్లకు నంద్యాల ఆర్డీవో శ్రీనివాసులు, ఆళ్లగడ్డ తహసిల్దార్ హరినాధరావు, ఎన్నికల డిప్యూటీ తాహసిల్దార్ రవీంద్ర ప్రసాద్, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది ఉభయ దారులుగా వ్యవహరించి పూజలు నిర్వహించారు. ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి, అనంతరం ఊరేగింపుగా అహోబిల మఠం వద్దకు చేరుకోగానే అహోబిలం మఠం 46వ పీఠాధిపతి పూజలు చేశారు. మధ్యాహ్నం ఉత్సవమూర్తులకు ప్రధానార్చకులు వేణు గోపాలాచార్యులు పంచామృత అభిషేకం నిర్వహించారు. రాత్రి ఉత్సవ మూర్తి ప్రహ్లద వరద స్వామిని ప్రత్యేకంగా అలంకరించి చంద్రప్రభ వాహనంపై కొలువుంచి అహోబిల మాడవీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు.

బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి

- దక్షిణ ప్రాంత హోంగార్డు కమాండెంట్ ఎం.మహేష్ కుమార్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

హోంగార్డులకు అప్పగించిన విధులను క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా నిర్వహించాలని, యూనిట్‌కు మంచి పేరు తీసుకురావాలని దక్షిణ ప్రాంతం హెూంగార్డు కమాండెంట్ ఎం.మహేష్ కుమార్ సూచించారు. గురువారం నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నంద్యాల హోంగార్డుల కవాతును ఆయన పరిశీలించి ప్రశంసించారు. అనంతరం వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధులు నిర్వహించడంతో పాటు హెూంగార్డ్‌లు వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. జిల్లా ఎస్పీతో మాట్లాడి హెూంగార్డ్ లకు ప్రత్యక మెడికల్ క్యాంప్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ఎస్పీ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. నంద్యాల హెూంగార్డ్ ఎస్.ఎండి.హుస్సేన్ ఆరోగ్యం బాగా లేనందున హాస్పిటల్‌కి వెళ్లి పరామర్శించారు. అతని ఆరోగ్య పరిస్థితిని డాక్టర్‌ని అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 1989న పోలీస్ శాఖలో అంతర్భాగం అయిన హెూంగార్డుగా నియమించబడి సుదీర్ఘకాలం దాదాపు 34 సంవత్సరాలు పోలీస్ శాఖకు సేవలు అందించి విరమణ పొందిన హెూంగార్డ్ ఏ.శ్యామరావును ఘనంగా సన్మానించారు.



పరామర్శిస్తున్న మహేష్ కుమార్

వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థుల తరపున ఎమ్మెల్యే ప్రచారం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి గురువారం మున్సిపాలిటీ కౌన్సిలర్లతో సమావేశం నిర్వహించారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని, ఉపాధ్యాయ శాసనమండలి అభ్యర్థి రామచంద్రారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి తదితరులు పాల్గొన్నారు. **బనగానపల్లె :** వైసిపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి రామచంద్రారెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని మోడల్ స్కూలు, బీసీ వెల్ఫేర్ స్కూల్, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల బాలుర ఉన్నత పాఠశాల, నెహ్రూ విద్యాసంస్థల్లో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, వైసిపి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు గుండం నాగేశ్వర రెడ్డిలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నెహ్రూ విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ కోడూరు రవి తేజ రెడ్డి, విద్యా సంస్థల కరస్పాండెంట్ కోడూరు కమల్ తేజా రెడ్డి, అంబటి రవిరెడ్డి, ఈశ్వర్ నాయక్, శ్రీనివాసులు, నారాయణ, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా



డోన్‌లో వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి తరపున ప్రచారం చేస్తున్న డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్



అలీ అక్బర్ స్వామి వారికి ఫాతేహాలు ఇస్తున్న ప్రజలు

ఘనంగా పీర్ల చావిడి ప్రారంభం

- అలీ అక్బర్ స్వామి సరిగెత్తు వేడుకలు

ప్రజాశక్తి - పాణ్యం

పాణ్యం మేజర్ గ్రామ పంచాయతీలో కొలువు దీరిన అలీ అక్బర్ స్వామి నూతన చావిడి ప్రారంభం గురువారం ఘనంగా జరిగింది. రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు స్వామి వారిని దర్శించుకున్నారు. నూతన చావిడి, స్వామి పుట్టిన రోజు ఒకే రోజు రావడంతో నిర్వాహకులు వేడుకలు వైభవంగా జరిపించారు. భక్తులు స్వామి వారికి ఫాతేహాలు సమర్పించారు. చావిడి అజ్మీర్ దర్గాను పోలి ఉండటంతో ప్రజలకు అధిక సంఖ్యలో తరలివచ్చి దర్శించుకున్నారు. రజక సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పోలీసులు బందోబస్తు చేపట్టారు.

జాతీయ పోటీలకు కొలిమిగుండ్ల విద్యార్థి

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

కొలిమిగుండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థి డి.దస్తగిరి సాహెబ్ జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ఇంచార్జ్ హెచ్‌ఎం వైవిఎస్.నారాయణరెడ్డి గురువారం పేర్కొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు.

పెంచిన గ్యాస్ ధర తగ్గించాలి : కాంగ్రెస్

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ



కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ సిలీండర్ ధరను వెంటనే ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి శంసుల్ హక్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మూడు ఈశాన్య రాష్ట్రాల్లో పోలింగ్ ముగిసిన రెండు రోజులకే వంట గ్యాస్ ధర భారీగా పెంచడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో ఓడించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు మూడు లక్షల రూపాయలు రుణమాఫీ, రూ.500 కే గ్యాస్ సిలిండర్, రైతులకు గిట్టుబాటు ధరతో పాటు రాష్ట్రానికి ప్రత్యేక హెూదా కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందన్నారు.


నివాళులు అర్పిస్తున్న వైసీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి

గుండె పోటుతో ఎండియూ సహాయకుడు మృతి

ప్రజాశక్తి - చాగలమర్రి

చాగలమర్రి పట్టణానికి చెందిన ఎండియూ సహాయకుడు రంగస్వామి (36) గుండె పోటుతో గురువారం మృతి చెందాడు. పట్టణంలోని కోటగడ్డ వీధికి చెందిన రంగస్వామి ఈ నెల 1న రేషన్ పంపిణీకి సంబంధించి ఎండియూ సహాయకుడుగా విధుల్లో చేరారు. ఉదయం గుంతపాలెం వీధిలో రేషన్ పంపిణీ చేయుచుండగా ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. వెంటనే స్థానికులు కేరళ వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతునికి భార్య, ముగ్గురు సంతానం కలరు. విషయం తెలుసుకున్న రాష్ట్ర వైసీపీ మైనార్టీ సెల్ కార్యదర్శి బాబులాల్ మృతుని ఇంటి వద్దకు చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులకు తమ సంతాపం తెలియజేసారు. మృతుని కుటుంబ సభ్యులకు ప్రభుత్వం ద్వారా సహాయం అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

ఆత్మకూరు ఎపిపిగా ఆసీఫ్ అలీ ఖాన్

ప్రజాశక్తి - వెలుగోడు



ఆత్మకూరు సెషన్స్ కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఏపీపీ)గా వెలుగోడుకు చెందిన అడ్వకేట్ ఖురాసాని ఆసీఫ్ అలీ ఖాన్ నియామికుల య్యారు. గురువారం ఆయన మాట్లాడుతూ తనను ఫిబ్రవరి 28వ తేదీ ఏపీపీగా నియమిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ అయ్యాయని తెలిపారు. తన నియామకానికి సహకరించిన శ్రీశైల శాశన సభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి, నియోజక వర్గ సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నంద్యాల పార్లమెంట్ అధికార ప్రతినిధి దేశం తిరుపం రెడ్డి, మండల అధ్యక్షులు అంబాల ప్రభాకర్ రెడ్డి, జడ్పిటిసి అమీరున్ బి, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ సయ్యద్ సులేమాన్, ఎంపీపీ లాలం రమేష్, వెలుగోడు సర్పంచ్ వేల్పుల జయపాల్, ఉపసర్పంచ్ ముబీనా, సహకార సంఘం అధ్యక్షుడు వంగల నాగేశ్వర రెడ్డి,టౌన్ ప్రెసిడెంట్ ఇలియాస్ ఖాన్, విజయ భాస్కర్ రెడ్డి, సుదర్శనం, లిటిల్ ఏంజెల్స్ పాఠశాల కరస్పాండెంట్ ఇమ్మానియేల్, బందావన్ కరెస్పాండెంట్ ఫయాజ్ అలీ ఖాన్, రషీద్ ఖాన్, అమీర్ అలీ ఖాన్, మహమ్మద్ ఖాన్, మండల ప్రధాన నాయకులు కాంట్రాక్టర్ రామ్మోహన్ రెడ్డి, మదీనా షంషీర్, సయ్యద్ షాషా ఖాద్రీలు ఏపీపీ ఆసీఫ్ అలీ ఖాన్‌కు అభినందనలు తెలిపారు.

గుండెపోటుతో యువకుడు మృతి

ప్రజాశక్తి - పగిడ్యాల


ఆర్థిక సహాయం చేస్తున్న బైరెడ్డి శబరమ్మ సైన్యం

మండ లంలోని ముచ్చుమారి గ్రామానికి చెందిన కాటన్ ఆనంద్ (24) అనే యువకుడు గుండెపోటుతో గురువారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బైరెడ్డి శబరి రూ 5 వేల ఆర్థిక సహాయాన్ని పంపించారు. బైరెడ్డి శబరి సైన్యం నాయకులు చిన్న సుంకన్న, కనకరాజు, దుబ్బన్న, బొందిలి, ఆర్ ఆర్ రాజు, బోయ రాజు, శ్రీరాములు, రాము చేతుల మీదుగా మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

గిట్టుబాటు ధరకు చట్టం చేయాలి : రైతు సంఘం

ప్రజాశక్తి - ప్యాపిలి

రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని పార్లమెంట్ లో చట్టం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాజశేఖర్, ఉపాధ్యక్షుడు సుబ్బారాయుడు అన్నారు. జలదుర్గం గ్రామంలో రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు పండించిన ఉల్లి పంటను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అప్పుల ఊబిలో నుండి రైతులు బయటపడాలంటే స్వామినాథన్ కమిషన్ సిపారసులు అమలు చేయాలన్నారు. జలదుర్గం గ్రామంలో ఎక్కువ శాతం రైతులు ఉల్లి పంట వేశారని, రైతు ఎకరాకు ఒక లక్ష ఇరవై వేలరూపాయలు పెట్టుబడి పెట్టి పంటను పండిస్తే, ప్రభుత్వం మద్దతు ధర లేకపోవడం వలన కనీసం ఎకరాకు 50వేల రూపాయలు దిగుబడి రాక రైతులు అప్పులపాలై, ఆత్మ హత్యలకు కారణం అవుతుందన్నారు. రైతులు పండించిన ఉల్లి పంటకు గిట్టుబాటు ధర లేక ఉల్లి గడ్డలను గుట్ట గుట్టలుగా రాసులు పోశారని, మద్దతు ధర లేక రైతులు పంటను పొలంలో వదిలేసే పరిస్థితి వచ్చిందని, రైతులను పట్టించుకునే పాలకులు కరువై పోయారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటీయూ మండలం ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీనివాసులు, రైతులు నీలం సంజీవరెడ్డి, మద్దయ్య, సుబ్బారెడ్డి, క్రిష్ణ మూర్తి, గంగా ధరయ్య, మల్లేష్, నారాయణ, బాస్కర్, చిన్న ఓబులేసు, హుసేన్, శ్రీనివాస్, నారాయణ స్వామి, మనోహర్, అది శేషు, మాసుంబి, తదితరులు పాల్గొన్నారు.


ఉల్లి పంటను పరిశీలిస్తున్న జిల్లా రైతు సంఘం నాయకులు

వాలంటీర్‌కు కమిషనర్ అభినందనలు

ప్రజాశక్తి - బేతంచెర్ల

బేతంచర్ల నగర పంచాయతీలోని నాలుగవ సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న వాలంటీర్ జ్యోతి తన విధి నిర్వహణలో భాగంగా దుర్గా పేట లోని 50 కుటుంబాలకు సంబంధించిన పెన్షన్ పంపిణీ విషయంలో గజ్జి లచ్చుమ్మ అనే పెన్షనర్ కర్నూలులోని ఓమిని హాస్పిటల్ నందు చికిత్స పొందుతూ ఉంది. అయితే వాలంటీ జ్యోతి తన విధి నిర్వహణలో తన వంతు బాధ్యతగా కర్నూలుకు వెళ్లి ఓమ్ని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న లచ్చుమ్మకు పెన్షన్ అందించడం జరిగింది. అందుకు గాను బేతంచర్ల నగర పంచాయతీ కమిషనర్ రమేష్ బాబు సచివాలయ సిబ్బంది వాలంటీర్ జ్యోతిని అభినందించారు.


పింఛన్ ఇస్తున్న దృశ్యం

ఆలయ హుండీ లెక్కింపు

ప్రజాశక్తి - గడివేముల

మండల కేంద్రంలోని మూల పెద్దమ్మ ఆలయ హుండి ఆదాయాన్ని గురువారం నాడు ఆలయ అధికారి మోహన్, చైర్మన్ చిన్నన్న, ధర్మకర్తల సమక్షంలో లెక్కించారు. హుండీ లెక్కింపులో రూ. తొమ్మిది లక్షల 96 వేల 935 ఆదాయం వచ్చిందని ఆలయ అధికారి మోహన్ తెలిపారు. ఈ ఆదాయం 9 నెలల నుంచి వచ్చిందని తెలిపారు. పర్యవేక్షణ అధికారి నాగప్రసాద, వాల్మీకి సభ్యులు ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

గాలికుంటు నివారణ టీకాలు

ప్రజాశక్తి - పాములపాడు

గాలికుంటు నివారణ టీకాలు వేసినట్లు పశువైద్యాధికారి భాస్కర్ తెలిపారు. గురువారం వేంపెంట గ్రామంలో పశువులకు ఉచిత టీకాలు వేసామని చెప్పారు. 4 నెలలు దాటిన ప్రతి పశువుకు టీకాలు తప్పని సరిగా వేయించాలని రైతులకు అవగాహన కల్పించారు. ఏ హెచ్ ఏ మనీష్, ప్రసన్న గోపాలమిత్ర భాస్కర్, ప్రవీణ్ రాఘవేంద్ర పాల్గొన్నారు.

బండి ఆత్మకూర్ : పశువులకు సోకే గాలికుంట్ల వ్యాధి వైరస్‌ను సమూలంగా నివారించేందుకు పశు వైద్య శాఖ డాక్టర్ అనూష ఆధ్వర్యంలో గురువారం పెద్దదేవలాపురం గ్రామంలో దాదాపు 400 పశు వులకు గాలికుంట్ల వ్యాధి నిరోధక టీకాలను వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పశువులకు గాలికుంట్ల రాకుండా నిరోధక టీకాలను వేసుకోవాలని ఆమె సూచించారు.

కన్న కొడుకే కాల యముడై..

భార్యను కాపురానికి తీసుకొని రావాలని తండ్రిని హత చేసిన కొడుకు

ప్రజాశక్తి - పగిడ్యాల

తండ్రిని రాడ్డుతో దాడి చేసి హత్య చేసిన సంఘటన మండలంలోని పడమర ప్రాతకోట గ్రామంలో గురువారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. నందికొట్కూరు రూరల్ సిఐ సుధాకర్‌రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పడమర ప్రాతకోట గ్రామానికి చెందిన పల్లే వెంకటస్వామి పాణ్యంలో లష్కర్‌గా పని చేస్తున్నాడు. వెంకటేశ్వర్లు, మద్దమ్మల కుమారుడు శ్రీకాంత్‌కు జుపాడుబంగ్లా మండలం పారుమంచాల గ్రామానికి చెందిన విశ్రాతమ్మ అలియస్ మానస దాదాపు 7 సంవత్సరాల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. సంవత్సరం క్రితం శ్రీకాంత్ భార్య కుటుంబ గోడువల వల్ల పుట్టింటికి వెళ్లిపోయింది. భార్య వెళ్లి పోయినప్పటి నుంచి శ్రీకాంత్ మద్యానికి బానిసైయ్యాడు. తన భార్యను తొలుకారావలని శ్రీకాంత్ తండ్రి వెంకటస్వామితో గోడవ పడేవాడు. 'నువ్వు సక్రమంగ ఉండు.. అప్పుడు నీ భార్య'ను తొలుకోస్తనని తండ్రి వెంకటస్వామి కుమారుడు శ్రీకాంత్‌కు చెప్పాడు. తన భార్యను తొలుకరాకపోతే నీ అంతుచూస్తానని తండ్రి వెంకటస్వామిని బెదిరించేవాడు. గురువారం ఇంటిలో కాంపౌండ్‌లో నిద్రుస్తున్న వెంకటస్వామి (53)ని అర్ధరాత్రి రాడ్డుతో కొట్టి చంపాడు. గమనించిన కుటుంబ సభ్యులు కొన ఊపిరితో ఉన్న వెంకటస్వామిని 108లో నందికొట్కూరు ప్రభుత్వ వైద్యాశాలకు తరలిస్తుండా మృతి చెందాడు. ముచ్చుమర్రి పోలీసు స్టేషన్‌లో తన తండ్రిని నేనే హత్య చేశానని శ్రీకాంత్ లొంగిపోయాడు. మృతిడి చిన్న కుమారుడు పల్లే రాంబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.


హత్యకు గురైన వెంకటేశ్వర్లు

పిడిఎఫ్ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలి

(5వ పేజీ తరువాయి...) వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం నాగేశ్వరావు, రైతు సంఘం జిల్లా నాయకులు పి వెంకటేశ్వర్లు, సిఐటియు నాయకులు కే భాస్కర్ రెడ్డి, బి నాగేశ్వరరావు, గోపాలకృష్ణ, జయరాన్ని ఆంజనేయులు, నాగన్న, శివుడు, లింగస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వేణుగోపాల్, వెంకటేశ్వర్లు, ఓబ్లేస్, శ్రీనివాసులు, రైతు సంఘం నాయకులు రామకృష్ణ, ఏసన్న, మహిళా సంఘం ఎస్ బి బి నూర్జాన్, కెవిపిఎస్ హుస్సేనమ్మ, ఎస్ఎఫ్ఐ కుమార్, తదితరులు పాల్గొన్నారు. **కొత్తపల్లి :** పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థులు పోతుల నాగరాజు, కత్తి నరసింహారెడ్డిలను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ప్రజాసంఘాల నాయకులు బొల్లు ప్రసాద్ యాదవ్, ఎన్ స్వాములు, ఎస్ సంజీవ రాయుడు, ఉద్యోగ, ఉపాధ్యాయులు పట్టభద్రులను కోరారు. గురువారం మండలంలోని గుమ్మడ పురం సింగరాజు పల్లె గ్రామాల్లో పిడిఎఫ్ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. **బేతంచెర్ల :** పిడిఎఫ్ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సిపిఎం మండల, పట్టణ కార్యదర్శులు ఆర్ ఈశ్వరయ్య, వైబి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు వై ఎల్లయ్య బేతంచర్ల పట్టణంలోని హనుమాన్ నగర్ సంజీవ్ నగర్, దుర్గా పేట, సుబ్బారెడ్డి నగర్, రైల్వే గేట్, తదితర ప్రాంతాల్లో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, రాజబాబు, అంకాలు, నాగరాజు, నరసింహ, వెంకటరమణ, పెద్ద నరసింహులు, తదితరులు పాల్గొన్నారు. **ఆత్మకూర్:** పోతుల నాగరాజు గెలిపించాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు పి ప్రేమ్ కుమార్, కే దినేష్ కుమార్‌లు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు. **బనగానపల్లె :** పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ పిడిఎఫ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పోతుల నాగరాజును గెలిపించాలని బిసి సంఘం జిల్లా నాయకులు పాండురంగ యాదవ్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సుబ్బరాయుడు కోరారు. మండలంలోని పసుపుల పసుపల తండా, పెద్ద రాజుపాలెం, చిన్నరాజుపాలెం, చిన్నరాజు పాలెం తండాలలో బిసి సంఘం, రైతు సంఘం, సిఐటియు, యాదవ సంఘం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. సిఐటియు డివిజన్ అధ్యక్షులు జేవి సుబ్బయ్య, అఖిలభారత యాదవ మహాసభ బనగానపల్లె నియోజకవర్గ కన్వీనర్ మద్దయ్య యాదవ్, నాయకులు లింగాల కుమారస్వామి యాదవ్, కొంగని పవన్ కుమార్ యాదవ్, బీసీ సంఘం నాయకులు క్రిష్ణ, గిరిజన సంఘం నాయకులు శంకర్ నాయక్, నాగరాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల కోసం పోరాడే వారిని గెలిపించాలి : పశ్చిమ రాయలసీమ పట్టబద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉద్యోగ ఉపాధ్యాయ నిరుద్యోగ సమస్యలపై పోరాడే వారిని గెలిపించాలని యుటిఎఫ్ జిల్లా ఆడిట్ మెంబర్ యు.దస్తగిరి పేర్కొన్నారు. పట్టణంలోని యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో యుటిఎఫ్ మండల అధ్యక్షుడు ఎన్.ప్రతాప్, ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులు పోతుల నాగరాజు, కత్తి నరసింహారెడ్డి లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపిం చాలని కోరారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కే సత్య ప్రకాష్, గౌరవా ధ్యక్షులు బి సుధాకర్, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, కోశాధికారి ఎం విజయ్ కుమార్, మండల ఆడిట్ మెంబర్ సన్నన్న, జీ డేవిడ్, కే మల్లికార్జున, వై మనోహర, కే గోపాల్, దస్తగిరి పాల్గొన్నారు.



నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

- మండలి విప్ గంగుల, ఎమ్మెల్యే గంగుల నాని

ప్రజాశక్తి - చాగలమర్రి


వైసిపి కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

ఆళ్లగడ్డ నియోజకవర్గ అభివృద్దే గంగుల కుటుంబీకుల ధ్యేయమని మండలి విప్ గంగుల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డిలు తెలిపారు. గురువారం చాగలమర్రి పట్టణంలోని మహబూబ్ వలి కాలనీలో గల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ బాబూలాల్ నిర్మించిన వైయస్సార్సీపి పట్టణ పార్టీ కార్యాలయాన్ని మండలి విప్, ఎమ్మెల్యే నాని, రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ గౌస్ లాజం, రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారులు హబీబుల్లా లు భారీ జన సందోహం మధ్య అట్టహాసంగా ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన వీరిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. మొదట వైయస్సార్సీపి జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి కార్యాలయాన్ని కార్యకర్తల హర్షధ్వానాల మధ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆయిల్ ఫెడరేషన్ చైర్మన్ షేక్ గౌసియా బేగం, చాగలమర్రి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ తులసమ్మల ఆధ్వర్యంలో పొదుపు లక్ష్మి మహిళలు గజమాలలతో సన్మానించారు. అనంతరం మండలి విప్ గంగుల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే గంగుల బిజేంద్రరెడ్డిలు మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో ఉమ్మడి కర్నూలు జిల్లాల్లో నియోజకవర్గం ప్రథమ స్థానంలో ఉందన్నారు. నియోజకవర్గ పరిధిలో జాతీయ రహదారి వెంబడి అంతర్గత రోడ్లను, వంతెనలను త్వరలో నిర్మాణ పనులను చేపడతారన్నారు. కొండంపల్లి నుండి పేరాయిపల్లి వరకు రోడ్డు పూర్తి అయిందని ఎన్నికల కోడ్ పూర్తిగానే ప్రారంభిస్తామన్నారు.అనంతరం వ్యయ ప్రయా సలకు ఓడ్చి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఎంతో చక్కగా నిర్మిం చినం దుకు వారు బాబూలాల్ ను అభినందించారు. కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ కుమార్ రెడ్డి, మండల అధ్యక్షులు వీరభద్రుడు, గజ్జల రాఘవేంద్ర రెడ్డి, అమ ర్నాథరెడ్డి, ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం రాఘవరెడ్డి , జిల్లా ప్రచార కార్య దర్శి గణేష్ రెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు వెంకటరమణ, అభిమానులు పాల్గొన్నారు

ఘనంగా బైరెడ్డి సిద్దార్థరెడ్డి పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - నందికొట్కూరు



వికలాంగులకు ట్రై సైకిల్ పంపిణి చేసిన చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి

నందికొట్కూరు పట్టణంలో శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి జన్మదిన వేడుకలను భారీ కేకతో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో అభిమానుల నడుమ ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు బైరెడ్డి శేషశనాయన రెడ్డి జ్ఞాపకార్థంగా బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి అభిమానులు పట్టణంలోని చిరు వ్యాపారులకు, వికలాంగులకు ట్రై సైకిలు , మరియు పలు నిరాశ్రయుల వసతి గృహంలో అన్నదానం, ప్రభుత్వ వైద్యశాల నందు రోగులకు బెడ్ల పంపిణీ పలు సేవ కార్యక్రమాలు కొనసాగించారు. వైస్ చైర్మన్ అర్షపోగు ప్రశాంతి, మాజీ మార్కెట్ చైర్మన్ శివరామకృష్ణారెడ్డి, ఎంపీపీ మురళీకృష్ణ రెడ్డి, నంద్యాల జిల్లా షాప్ కోఆర్డినేటర్ స్వామిదాసు రవికుమార్, బ్రాహ్మణ కొట్కూర్ వైసీపీ నాయకులు ఓంకార్ రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు అబ్దుల్ గఫార్, నందికొట్కూరు మున్సిపల్ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు. **పగడ్యాల :** శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి పుట్టినరోజు వేడుకలను పగిడ్యాల మండలంలో గురువారం ఘనంగా నిర్వహించారు. పగిడ్యాల గ్రామంలో జెడ్పిటిసి పుల్యాల దివ్య, మాజీ జెడ్పిటిసి పుల్యాల నాగిరెడ్డి, సర్పంచు పెరుమాళ్ళ శేషన్న ఆధ్వర్యంలో చేన్నకేశంస్వామి, వీరభద్ర స్వామి దేవాయలలో ప్రత్యేక పూజలు చేశారు. ప్రాణదాత స్వచ్ఛంద సంస్థ ద్వార రక్తదాణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపిటిసి చంద్రమోహన్ నాయుడు, వైసిపినాయకులు, సిద్దార్థరెడ్డి అభిమాలు పులేంద్ర నాయుడు, సురేష్‌రెడ్డి, ఎంసి బాష, పల్లే సత్యనారయణరెడ్డి, భూషిరెడ్డి,జిఎం రెడ్డి, అమ్మిరెడ్డి, సర్వేశ్వరరెడ్డి, గోవిందురెడ్డి, నీలంరెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, వెంకటస్వామి, వెంకటేశ్వర్లు, బైస్వర్‌రావు,శ్రీనివాసరెడ్డి, సుధాకర్,ఉశేన్‌బాష, మధుగౌడు,దానియోలు, పాల్గొన్నారు.

దొంగ హామీలతో అధికారంలోకి వైసిపి : టిడిపి

ప్రజాశక్తి-డోన్

దొంగహామీలతో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని టిడిపి డోన్ నియోజకవర్గ అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి విమర్శించారు. డోన్ పట్టణంలో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివా సులు ఆధ్వర్యంలో... గురువారం డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి, ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు శావల దేవదత్ , సాయిశ్రీ డిగ్రీ కాలేజీ, నారాయణ హైస్కూల్, గురుకుల పాఠశాల, మోడల్ స్కూల్, కస్తూర్ భా గాంధీ, జూనియర్ కళాశాల, ఎల్ఐసి ఆఫీస్ నందు తెలుగుదేశంపార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి తరుపున ప్రచారం చేశారు. మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులను కోరారు. ప్రచారంలో జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన దొంగ హామీలను పట్టభద్రులకు వివరించారు. అదేవిధంగా దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వానికి బుద్ది చెప్పాలని అన్నారు. డోన్ నియోజకవర్గ టిడిపి సలహాదారుల కమిటీ అధ్యక్షులు మురళీకృష్ణ గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, బిసి సెల్ ప్రధాన కార్యదర్శి నీలం ప్రభాకర్, డోన్ పట్టణ టిడిపి బిసిసెల్ ఉపాధ్యక్షుడు జిలేబి ధను, డోన్ పట్టణ టిడిపి మైనారిటీ కమిటీ ప్రధాన కార్యదర్శి ఆలిబాబా, తెలుగు యువత కమిటీ నాయకులు ప్రవీణ్ రెడ్డి,ఉడుములపాడు నాగేంద్ర,మెట్ట మద్దయ్య, కేబుల్ మురళీ, డాన్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు

డోన్‌లో వైసిపి అభ్యర్థి తరుపున వైఎస్ఆర్ రఫీ ప్రచారం

రాయలసీమ పశ్చిమ నియోజకవర్గం పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న వెన్నపూస రవీంద్రారెడ్డి మద్దతుగా డోన్ పట్టణం పాతపేట 7వ వార్డులో మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు వైఎస్ఆర్ రఫి నాయకత్వంలో విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్‌సభ్యులు వైఎస్ఆర్ రఫీ, దుబాయ్ శీను, హరీష్, వెంకటేష్, కుమార్, శంకర్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనతో ప్రజలు విసిగిపోయారు

ప్రజాశక్తి - పగిడ్యాల

జగన్ పాలనతో రాష్ట్ర ప్రజలు విసిగిపోయారని టిడిపి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పగడం శేఖర్ విమర్శించారు. గురువారం మండల కేంద్రం పగిడ్యాలలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పగడం శేఖర్ మాట్లాడారు. టిడిపి నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జి మండల శివానందరెడ్డి ఆదేశాల మేరకు పగిడ్యాలలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మన్నారు. వైసిపి నాలుగేళ్ల పాలనలో రాష్ట్రం ఎంతో వెనుకబడిందన్నారు. నిత్యవసరవ సోదరులు, విద్యుత్తు చార్జీలు పెట్రోల్ డీజిల్ ధరలు, ఇంటి పన్నులు అధికంగా పెంచి ప్రజలపై పెను భారం వేసారన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో అధికారం ఏర్పాటు చేసే విధంగా గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బోయ పాండు, బాబు, ఆవుల శ్రీనివాసులు, జ్ఞాన సూర్యుడు, నాగరాజు, వెంకటలక్ష్మి, సరోజమ్మ, లక్ష్మీదేవి, జములమ్మ తదితరులు పాల్గొన్నారు.


ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

వైసిపిని నమ్మితే అధోగతి తప్పదు : టిడిపి

ప్రజాశక్తి - నంద్యాల అర్బన్

ఒక్క ఛాన్స్ పేరుతో రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన వైసిపి అరాచక దౌర్జన్య పాలన సాగిస్తుందని, ప్రజలను మరోసారి మభ్య పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని, నమ్మితే అధోగతి తప్పదని టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్ ధ్వజమెత్తారు. టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ గురువారం నంద్యాలలో ప్రచారం నిర్వహించారు. టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు శివశంకర్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు కృపాకర్, అజ్మీర్, నాయకులు చాంద్, శరత్, మీరావలి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ప్రచారం : టిడిపి పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందారెడ్డితో కలిసి పట్టణంలో ప్రచారం నిర్వహించారు. గుడ్ షెపర్డ్ స్కూలు, బార్ అసోసియేషన్, ఎస్‌విఆర్ ఇంజనీరింగ్ కాలేజీలలో భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డికి మొదట ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. నాయకులు మంచాల భాస్కరరెడ్డి, మహబూబ్ వలి, మారం వినయ్, ఉప్పరి సురేష్, చలపతి, మంచాల అవినాష్ రెడ్డి, ముద్దం నాగ నవీన్ కార్యకర్తలు పాల్గొన్నారు. **ఆళ్లగడ్డ :** పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని క్లస్టర్ ఇంచార్జ్, కౌన్సిలర్ హుస్సేన్ భాష, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి, మాజీ జెడ్పిటిసి చాంద్ భాషా పేర్కొన్నారు. పట్టణంలోని కోర్టు భవనంలోని న్యాయవాదులు, బార్ అసోసియేషన్ సంఘాన్ని అనంతరం పట్టణం సమీపంలోని గురుకుల పాఠశాలలోని ఉపాధ్యాయులను కలసి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. పార్టీ అబ్జర్వర్ వేణు గోపాల రావు, అడ్వకేట్ రామచంద్రరావు (రాష్ట్ర కార్యదర్శి), పాపిరెడ్డి, చాగలమర్రి మండల కన్వీనర్ నరసింహారెడ్డి, చింతకుంట రాముడు పాల్గొన్నారు. **సిరివెళ్ల :** భూమిరెడ్డి రాం గోపాల్ రెడ్డిని గెలిపించాలని టిడిపి నాయకులు ప్రచారం నిర్వహించారు. గుండంపాడు నాయకులు సారెడ్డి రామారెడ్డి, నంద్యాల పార్లమెంటు తెలుగు యువత ఉపాధ్యక్షులు మెట్ల భాస్కర్, కార్యకర్తలు పాల్గొన్నారు. **కోయిలకుంట్ల :** ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో కోయిలకుంట్ల పట్టణంలోని బొమ్మిడాల ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలు, ప్రభుత్వ పాఠశాలలో ప్రచారం నిర్వహించారు. మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ గడ్డం నాగేశ్వర రెడ్డి, అమడాల మద్దిలేటి, వల్లంపాడు జగదీశ్వర్ రెడ్డి, వల్లంపాడు నారాయణరెడ్డి, చిన్న కొప్పెర్ల వెంకటసుబ్బారెడ్డి, చిలమకురి వెంకటసుబ్బారెడ్డి, బిసి వ్యక్తిగత కార్యదర్శి మురళి, హరి, కార్యకర్తలు పాల్గొన్నారు. **చాగలమర్రి :** ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపిని ఓడించాలని టిడిపి రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి వేణుగోపాల్రాయుడు, రాష్ట్ర కార్యదర్శి వెదుర్ల రామచంద్రుడు అన్నారు. చాగలమర్రి పట్టణంలో పశ్చిమ రాయలసీమ టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెదేపా మైనార్టిసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్సర్ బాష, మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి, నంద్యాల బీసీసెల్ స్పోక్ పర్సన్ సల్లానాగరాజు, టీఎన్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి గుత్తి నరసింహులు, నాయకులు కొలిమి ఉసేన్వలి, కొలిమి షరీఫ్, గఫార్, జెట్టినాగరాజు, హనీఫ్, ఖాజారసూల్, రమేష్, శేఖర్, కపినేని ఓబులేసు తదితరులు పాల్గొన్నారు. **బండి ఆత్మకూర్ :** భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరుతూ మండలంలోని చిన్నదేవుల పురం గ్రామంలో టిడిపి నాయకులు తాటికొండ బుగ్గ రాముడు కొరకన్ శంకర్ ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో తాటికొండ మహేష్, సుంకన్న, తదితరులు పాల్గొన్నారు. **బేతంచెర్ల :** అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీంద్ర నాయక్, బుగ్గానపల్లి రమేష్ ఓటర్లను అభ్యర్థించారు. బేతంచెర్ల మండల పరిధిలోని గోరుమానుకొండ గ్రామంలో స్థానిక నాయకులైన అంజి జయ నాయక్ లోక్ నాయక్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బుగ్గాన పల్లి సతీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. **నందికొట్కూరు:** భూమి రెడ్డి రామ గోపాల్ రెడ్డిని గెలిపించాలని పట్టణంలో టిడిపి నాయకులు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బిసి అధ్యక్షులు పి. వేణు గోపాల్, మాజీ కౌన్సిలర్ సత్తారుమియా, బొల్లెద్దుల రాజన్న, వహిద్,ఉస్సేన్, సతీష్ కుమార్, కలామ్, మాలిక్ బాషా, షఫీవు లా, కార్యకర్తలు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు